జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 14 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED


గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528




## ఎర్రచందనం స్మగ్లింగ్.. ఆ పాత్ర ఎంతో ఆకట్టుకుంది

- ‘కొంతకాలం క్రితం నేను ది వైల్డ్ ఈస్ట్ చదవడం మొదలుపెట్టాను.
- ఆ పుస్తకంలోని వివరాలు ఎంతో ఆశ్చర్యకరమైనవి
- ఈ పుస్తకం శేషాచలం ప్రాంతం, తూర్పు కనుమలలో ఎర్రచందనం దోపిడీ గురించి చెబుతుంది.
- రాజకీయాల వెనుక దాక్కున్న కొంతమంది నాయకులు పూర్తి స్థాయి మాఫియా బాస్‌లాగా ఎలా వ్యవహరించారో ఇది వెల్లడిస్తుంది.
- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**అమరావతి**

ఎర్రచందనం అక్రమ రవాణాపై తాను చదివిన ఓ పుస్తకం ఎంతో ఆశ్చర్యానికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అక్రమ రవాణాలో ఓ వ్యక్తి తనను తాను ఎలా కింగ్ పిన్‌లా మార్చుకున్నాడో చూసి షాక్ అయినట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు పవన్. ‘కొంతకాలం క్రితం నేను ది వైల్డ్ ఈస్ట్ చదవడం మొదలుపెట్టాను. ఆ పుస్తకంలోని వివరాలు - మిగతా3లో

# ఏపీకి పెట్టుబడుల వరద



- రూ.3.65 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు
- రూ.82,000 కోట్లతో ఏపీలో ‘రెన్యూ పవర్’ ప్రాజెక్టులు
- రూ.15 వేల కోట్ల వ్యయంతో అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో విద్యుత్ ప్లాంట్లు
- రామాయపట్నం పోర్టు వద్ద ఫర్నిచర్ క్లస్టర్ సిటీకి స్వీడన్ జూల్ గ్రూప్ ఆసక్తి
- రైతులతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు యోచన
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు
- 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు భద్రత కట్టుదిట్టం

**విశాఖపట్నం**

కూటమి ప్రభుత్వం వచ్చాక ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే విశాఖలో 14, 15 తేదీల్లో జరిగే 30వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. విద్యుత్ రంగంలో పెట్టుబడులకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రూ.15 వేల కోట్ల వ్యయంతో అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ముందుకు వచ్చింది. ఆ సంస్థ సీఎండీ రాహుల్ ముంజాల్ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. - మిగతా3లో



## ఎర్రకోట పేలుడు ఉగ్రచర్యే..

- అధికారికంగా ప్రకటించిన కేంద్రం
- దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన జైషే మహ్మద్ ఉగ్రసంస్థ ప్రమేయం
- అరెస్టయిన డాక్టర్ల ఫోన్లలో పాక్ హ్యాండ్లర్లతో టెలిగ్రామ్ చాట్స్
- ఫరీదాబాద్ మాడ్యూల్ పట్టుబడటంతోనే పేలుడు జరిగిందన్న అనుమానాలు
- అరెస్టయిన డాక్టర్లు టర్కీలో పర్యటించినట్లు నిర్ధారించిన అధికారులు



## కశ్మీరీ ముస్లింలు అందరూ ఉగ్రవాదులు కారు

- ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూడొద్దన్న ఒమర్ అబ్దుల్లా
- ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో కశ్మీర్ ప్రజలపై వివక్ష వద్దని సూచన
- అమాయకులను చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని వ్యాఖ్య

# విశాఖకు త్వరలో 30 వేల ఉద్యోగాలు



- ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్
- గూగుల్ సెంటర్ ఏర్పాటుకు చాలా కష్టపడ్డాం
- గూగుల్ మన రాష్ట్రానికి రావడానికి కేంద్రం సహకారం సైతం ఉంది
- అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో నిలిచింది

**విశాఖపట్నం**

విశాఖపట్నంలో త్వరలో 30 వేల ఉద్యోగాలు రానున్నాయని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. గురువారం విశాఖపట్నంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. గూగుల్ సెంటర్ ఏర్పాటుకు చాలా కష్టపడ్డామని చెప్పారు. గూగుల్ మన రాష్ట్రానికి రావడానికి కేంద్రం సహకారం సైతం ఉందని తెలిపారు. విశాఖకు త్వరలో టీసీఎస్ కూడా రానుందన్నారు. కేవలం టీసీఎస్ కాకుండా ఇతర కంపెనీలను తీసుకువస్తున్నట్లు ఆయన వివరించారు. అలాగే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆక్వా పరంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనపై భారీ మెజారిటీతో - మిగతా3లో

## వచ్చే ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో ఎన్నికలు

- ఆ సమయంలోనే ప్రజాభిప్రాయ సేకరణ
- వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో సాధారణ ఎన్నికలు
- ఎన్నికలతో పాటే ‘జూలై చార్టర్’పై రిఫరెండం నిర్వహణ
- మధ్యంతర ప్రభుత్వ పాలకుడు మహమ్మద్ యూనస్ వెల్లడి
- ఖర్చు తగ్గించడంతో పాటు ఎన్నికలను పండుగలా జరుపుతామన్న యూనస్
- ఎన్నికలకు ముందే రిఫరెండం జరపాలని ఇస్లామిస్ట్ పార్టీల డిమాండ్
- డిమాండ్ నెరవేర్చకపోతే నిరసనలు తప్పవని హెచ్చరిక






## శబరిమల, ఎరుమేలిలో.. రసాయనాల కుంకుమపై నిషేధం

# క్రెడిట్ చోర్ చంద్రబాబు

- చంద్రబాబు క్రెడిట్ చోరీపై వైఎస్ జగన్ ఆగ్రహం
- “మీరు ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా మీరు ఇవ్వలేదు
- ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించ లేదు
- ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు మా హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవే.
- వైఎస్సార్‌సీపీ గతంలో శాంక్షన్ చేయించిన ఇళ్లను మా ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్నవాటిని పట్టుకుని “ఇళ్లన్నీ మేమే కట్టేశాం” అంటూ పచ్చి అబద్ధాలు



**తాడేపల్లి**

చంద్రబాబూ.. మీ కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న “క్రెడిట్ చోరీ స్కీం’ చాలా బాగుందంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చురకలు అంటించారు. క్రెడిట్ చోర్ చంద్రబాబు అనే హ్యాష్ ట్యాగ్‌తో వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. “పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించకుండా.. ఒక్కరికి ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వకుండా.. దీనికోసం ఒక్కపైసా కూడా ఖర్చుచేయకుండా.. ఒక్కరికి ఒక్క ఇల్లుకూడా మంజూరు చేయకుండా.. గత ప్రభుత్వం అంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాల్లోనే, వైఎస్సార్‌సీపీ గతంలో శాంక్షన్ చేయించిన ఇళ్లను మా ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్నవాటిని పట్టుకుని “ఇళ్లన్నీ మేమే కట్టేశాం” అంటూ పచ్చి అబద్ధాలను కళ్లార్పకుండా, ఏ మాత్రం సిగ్గుపడకుండా, బల్లగుద్దీ మరీ చెప్తూ ఆ క్రెడిట్ మీదేనంటూ మీరు చేస్తున్న క్రెడిట్ చోరీ స్కీం హేయంగా ఉంది. ఇతరుల కష్టాన్ని తన గొప్పతనంగా చెప్పుకునేవాడు నాయకుడు కాదు.. నాటకాల రాయుడు అంటారు” - మిగతా3లో

# భారత్‌తో యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నాం



- ఢిల్లీలో పేలుడు వేళ పాక్ మంత్రి సంచలన ప్రకటన
- తూర్పు సరిహద్దులోని భారత్ పశ్చిమ సరిహద్దులో తాలిబన్లతో రెండు వైపులా యుద్ధానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాం
- మేము రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నాం
- ఈ యుద్ధంలో అల్లా మాకు అన్ని విధాలుగా సాయం చేస్తాడు

# కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ లో విస్తృత తనిఖీలు.





కర్నూలు డిఎస్పీ శ్రీ జె. బాబు ప్రసాద్.

**కర్నూలు నవంబర్ 13 ప్రతినిధి ( ప్రజా జ్యోతి )**ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాలతో కర్నూలు పట్టణంలో ఏలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ ఆవరణంలో, నెలల తరబడి బైక్ లు, కార్లు పార్కింగ్ చేసిన ప్రదేశాలలో , పార్సిల్ రవాణా కార్యాలయంలో తనిఖీలు చేపట్టామని కర్నూలు డిఎస్పీ శ్రీ జె. బాబు ప్రసాద్ గారు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కర్నూలు డిఎస్పీ గారు కర్నూలు పట్టణ సిఐలు నాగరాజారావు, మన్సురుద్దీన్, కర్నూలు నాల్గవ పట్టణ ఎస్సై శ్రీనివాసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు, పోలీసు జాగీలాల తో కలిసి కర్నూలు ఆర్ టిసి బస్టాండ్ లోని అనుమానితుల ప్రయాణికుల బ్యాగులు, బస్టాండ్ పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనుమానితుల కదలికలు, పార్సిల్ కార్యాలయంలో లగేజీలపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు.అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 112 కు గాని , డయల్ 100 కు గాని , స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని ప్రజలకు కర్నూలు డిఎస్పీ శ్రీ జె.బాబు ప్రసాద్ గారు సూచించారు.

# ఎర్రకోట పేలుడు ఉగ్రచర్యే..

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనను కేంద్ర ప్రభుత్వం "ఉగ్రచర్య"గా అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 10వ తేదీన జరిగిన ఈ దుర్ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది.బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భద్రతా కమిటీ సమావేశం అనంతరం ప్రభుత్వం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. "నవంబర్ 10వ తేదీ సాయంత్రం ఎర్రకోట వద్ద కారు పేలుడు రూపంలో దేశ వ్యతిరేక శక్తులు ఘోరమైన ఉగ్రదాడికి పాల్పడ్డాయి. ఉగ్రవాదంపై దాని అన్ని రూపాల్లోనూ జీరో టాలెరెన్స్ విధానానికే భారత్ కట్టుబడి ఉందని కేబినెట్ పునరుద్ఘాటిస్తోంది" అని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ ఘటనపై ఇప్పటికే యూఏపీఏ, ఉగ్రవాద నిరోధక చట్టాల కింద ఎఫ్ఐఆర్ నమోదైంది.వెలుగులోకి జైషే కోణంఈ కేసు దర్యాప్తులో పోలీసులకు కీలక ఆధారాలు లభ్యమవుతున్నాయి. అరెస్టయిన డాక్టర్ల ఫోన్లలోని టెలిగ్రామ్ చాట్ల ద్వారా ఈ ఘటన వెనుక జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. పాకిస్థాన్‌లోని జైషే హ్యాండ్లర్లతో వీరు టెలిగ్రామ్ ద్వారా సంప్రదింపులు జరిపినట్లు ప్రాథమిక విశ్లేషణలో తేలిందని ఓ సీనియర్ అధికారి తెలిపారు.భయంతోనే పేలుడు జరిగిందా?ఇది ప్రణాళిక ప్రకారం జరిగిన దాడా? లేక భయంతో చేసిన పేలుడా? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ఫరీదాబాద్‌లో ఓ ఉగ్రవాద మాడ్యూల్‌ను పోలీసులు పట్టుకున్న తర్వాత, భయంతోనే ఉగ్రవాదులు ఈ పేలుడుకు పాల్పడి ఉండవచ్చని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఫరీదాబాద్‌లో అరెస్టయిన వారికి, ఈ కేసులో అనుమానితుడైన డాక్టర్ ఉమర్‌కు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఉన్నత విద్యావంతులైన డాక్టర్లు,




తీవ్రవాద భావజాలంతో ప్రభావితమైన నెట్‌వర్క్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించారు.టర్కీ పర్యటన నిర్ధారణఈ క్రమంలోనే, అనుమానితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనాయీ 2022లో టర్కీ వెళ్లినట్లు అధికారులు ధ్రువీకరించారు. అక్కడ తమ హ్యాండ్లర్లతో వీరు సమావేశమై ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా, అరెస్టయిన డాక్టర్ షాహీన్ షాహిద్ మాజీ భర్త డాక్టర్ జాఫర్ హయత్ మీడియాతో మాట్లాడుతూ... ఆమె జీవితం ఇలా మలుపు తిరుగుతుందని తాను ఎప్పుడూ ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాన్పూర్‌లోని ఓ ఆస్పత్రిలో కంటి వైద్యుడిగా పనిచేస్తున్న ఆయన, తమకు 2003లో వివాహ మైందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. "ఆస్ట్రేలియా లేదా యూరప్ వెళ్దామని షాహీన్ పట్టుబట్టేది, కానీ నేను ఇక్కడే ఉండాలనుకున్నాను. ఓ రోజు ఉన్నట్టుండి ఆమె మమ్మల్ని వదిలి వెళ్లిపోయింది. 2015లో విడాకులు తీసుకు న్నాం, ఆ తర్వాత తిరిగి రాలేదు" అని ఆయన వివరించారు.

## శబరిమల, ఎరుమేలిలో..
## రసాయనాల కుంకుమపై నిషేధం: హైకోర్టు

పథనంతిట్ట: హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి కొలువై ఉన్న శబరిమలలో.. ధర్మశాస్తాకు నిలయమైన ఎరుమేలిలో రసాయనాల కుంకుమ విక్రయాలకు కేరళ హైకోర్టు కళ్లెం వేసింది. భక్తుల ఆరోగ్యమే తమకు ముఖ్యమని, కెమికల్స్‌తో తయారైన కుంకుమను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు జస్టిస్ వి.రాజా విజయరాఘవన్, జస్టిస్ కేవీ జయకుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పునిచ్చింది. కేరళ ప్రభుత్వం ఈ విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. ఇటీవల కేరళ ప్రభుత్వం పంపానదిలో సబ్బులు, షాంపూలను నిషేధించింది. అదేవిధంగా రసాయనాలతో తయారైన కుంకుమను ఎరుమేలి, శబరిమలలో విక్రయిం చడానికి వీలు లేదని తేల్చిచెప్పింది. సహజసిద్ధంగా తయారైన కుంకుమ విక్రయాలకు మాత్రమే అనుమతి ఉంటుందంటూ ఉత్తర్వులు జారీ చేసింది. శబరిమల, ఎరుమేలిలో వ్యాపారులకు కుంకుమను సరఫరా చేసే హోల్‌సేల్ వ్యాపారి ఒకరు ఈ ఉత్తర్వులను హైకోర్టులో సవాలు చేశారు. మండల, మకరవిళక్కు సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని, రూ.లక్షలు ఖర్చు చేసి.. కుంకుమ స్టాక్ తెచ్చుకున్నామని, ఇప్పటికిప్పుడు ప్రభుత్వం ఒక్క ఉత్తర్వుతో నిషేధం విధిస్తే తాము నష్టపోతామని వాదించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. తమకు భక్తుల ఆరోగ్యమే ముఖ్యమని, కెమికల్స్‌తో తయారైన కుంకుమను అనుమతించేది లేదని తేల్చిచెప్పింది. కేరళ సర్కారు ఉత్తర్వులను సమర్థించింది. ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు, ప్రభుత్వం తరపు న్యాయవాదుల వాదనలతో ఏకీభవించింది.

## అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడికి 9 సంస్థలు..
## రూ.7.5 కోట్ల మోసం కేసులో గతంలో జైలుకు

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట కారు పేలుడు కేసు దర్యాప్తు అల్ ఫలాహ్ యూనివర్సిటీ చుట్టూ తిరుగుతున్నది. ఈ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు 9 సంస్థలను నిర్వహించాడు. రూ.7.5 కోట్ల మోసం కేసులో అరెస్టైన ఆయన జైలు శిక్ష కూడా అనుభవించాడు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ ట్రస్టీ జావేద్ అహ్మద్ సిద్ధిఖీ ఈ యూనివర్సిటీకి నిధులు సమకూర్చాడు. ఈ నేపథ్యంలో ఈ నిధులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తున్నది. కాగా, మధ్యప్రదేశ్‌కు చెందిన జావేద్ అహ్మద్ సిద్ధిఖీకి విస్తారమైన కార్పొరేట్ నెట్‌వర్క్ ఉన్నది. ఢిల్లీలోని జామియా నగర్‌లో అల్ ఫలాహ్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ఉన్న అల్ ఫలాహ్ హౌస్ చిరునామాతో విద్య, సాఫ్ట్‌వేర్, ఆర్థిక సేవలు, ఇంధన రంగాలకు చెందిన 9 కంపెనీలున్నాయి. మొదటి కంపెనీ అల్ ఫలాహ్ ఇన్వెస్ట్‌మెంట్ 1992లో ప్రారంభమైంది. అల్ ఫలాహ్ మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్, అల్ ఫలాహ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఫౌండేషన్, అల్ ఫలాహ్ ఎడ్యుకేషన్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎంజేహెచ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్, టార్బియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థలను సిద్ధిఖీ నిర్వహించాడు. మరోవైపు అల్ ఫలాహ్ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో డబ్బులు డిపాజిట్ చేయడానికి ప్రజలను ప్రోత్సహించే నకిలీ పెట్టుబడి పథకాలను ప్రవేశపెట్టినట్లు జావేద్ అహ్మద్ సిద్ధిఖీ, ఇతరులపై ఆరోపణలు వచ్చాయి. పెట్టుబడులను షేర్లుగా మార్చినట్లుగా నమ్మించేందుకు నకిలీ పత్రాలు సృష్టించారు. సేకరించిన నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించారు. దీంతో రూ.7.5 కోట్ల మోసం కేసులో సిద్ధిఖీ, అనుచరుడు జావేద్ అహ్మద్‌పై



ఢిల్లీలోని న్యూ ఫ్రెండ్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో 2001లో సిద్ధిఖీని పోలీసులు అరెస్ట్ చేశారు. 2003 మార్చిలో ఆయన బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించడంతో మూడేళ్లపాటు జైలులో ఉన్నాడు. అయితే మోసపోయిన పెట్టుబడిదారులకు డబ్బు తిరిగి చెల్లించడానికి సిద్ధిఖీ అంగీకరించడంతో 2004 ఫిబ్రవరిలో కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా, జావేద్ అహ్మద్ సిద్ధిఖీకి చెందిన 9 సంస్థలు 2019 వరకు పనిచేశాయి. ఆయన అరెస్ట్ తర్వాత కొన్ని మూతపడగా మరికొన్ని సంస్థలు యాక్టివ్‌గా లేవు. అయితే అల్ ఫలాహ్ మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్ మాత్రమే ఉనికిలో ఉన్నది. 1997లో ఇంజినీరింగ్ కాలేజీగా ప్రారంభమైన ఈ విద్యా సంస్థ ప్రస్తుతం 78 ఎకరాల క్యాంపస్‌గా విస్తరించింది. ఢిల్లీ కారు పేలుడు కేసులో ఈ విద్యా సంస్థ కీలకంగా మారింది. ఫలాహ్ యూనివర్సిటీ ఉద్యోగులైన సయీద్, షకీల్, ఇతరులు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో నాక్ విచారణను కూడా ఈ విద్యా సంస్థ ఎదుర్కొంటోంది.

## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు..
## ఇద్దరు మృతి, ఐదుగురికి గాయాలు



**లక్నో:** బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఇద్దరు వర్కర్లు మరణించగా ఐదుగురు గాయపడ్డారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం మధ్యాహ్నం బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు జరిగింది. పలు కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్ధం వినిపించింది. దీంతో స్థానికులు భయాందోళన చెందారు. కాగా, ఫైర్‌క్రాకర్స్ ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. మంటలను అదుపు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు బాణసంచా తయారీ కర్మాగారానికి లైసెన్స్ ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. అయితే భద్రతా ప్రమాణాల ఉల్లంఘన, కార్యకలాపాల్లో నిర్లక్ష్యం కారణంగా పేలుడు జరిగినట్లు చెప్పారు. యజమాని ఖలీద్‌తో పాటు అతడి సోదరుడు కూడా ఈ పేలుడులో గాయపడినట్లు వివరించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఏవో నాగం సుధా మాధురి



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి పిలుపునిచ్చారు.గురువారం కిర్లంపూడి మండలం ముక్కోల్లు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో నాగం సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం కోతలు అవుతున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి రైతులకు వివరించారు.కిర్లంపూడి మండలంలో మొత్తం 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,రైతులందరూ తమ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.రైతులు తెచ్చిన ధాన్యానికి 17 తేమ శాతం ఉండేలా చూసుకోవాలని ఆమె సూచించారు.సాధారణ రకములు 75 కేజీలకు 1777 రూపాయలు, గ్రేడ్ ఏ రకమునకు 75 కేజీలకు 1792 ధర నిర్ణయించడం జరిగిందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఆకుల సురేష్,గ్రామ వ్యవసాయ సహాయకులు దేవి,పలువురు రైతులు పాల్గొన్నారు.

## అధిక శబ్దాలు కలిగించే సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసిన కడప పోలీసులు



**నవంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప నగరంలో అధిక శబ్దాలు కలిగించే సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసిన పోలీసులు ...కంపెనీ ఫిట్టెడ్ కాకుండా అధిక శబ్దాలు వచ్చే సైలెన్సర్లను వాడితే కఠిన చర్యలు ..కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు హెచ్చరిక. కడప నగరంలో సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న ద్విచక్ర వాహనాలపై జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పోలీసులు ఉక్కుపాదం మోపారు. కడప టౌన్ డి.యస్.పి. ఎ. వేంకటేశ్వర్లు ఆద్వర్యంలో కడప ట్రాఫిక్ సీ.ఐ డి.కె. జావీద్ టూవీలర్లకు కంపెనీ బిగించిన సైలెన్సర్లను మార్చి అధిక శబ్దం చేసే సైలెన్సర్లు బిగించుకొని తిరుగుతున్న 40 సైలెన్సర్లను నగరంలోని 7 రోడ్స్ సర్కిల్ వద్ద గురువారం సాయంత్రం రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు. ఎవరైనా అధిక శబ్దం చేసే సైలెన్సర్లను వినియోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కడప డి.ఎస్.పి గారు హెచ్చరించారు. మెకానిక్ లు ఎవరైనా శబ్దం చేసే సైలెన్సర్లను వాహనాలకు అమర్చితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్ డ్రైవింగ్ చేసే పిల్లల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి హెచ్చరించడం జరిగిందని డి.ఎస్.పి తెలిపారు. యువత అతి వేగంతో వాహనాలు నడిపి తమ ప్రాణాలను పోగొట్టుకోకూడదని డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు సూచించారు.

## కశ్మీరీ ముస్లింలు అందరూ ఉగ్రవాదులు కారు

ఢిల్లీలో ఇటీవల జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌కు చెందిన వారిపై, ముఖ్యంగా కశ్మీరీ ముస్లింలపై వివక్ష చూపించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కశ్మీరీ ముస్లిం ఉగ్రవాది కాదని, ప్రజలందరినీ ఒకే కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొద్దిమంది చేసే తప్పులకు మొత్తం సమాజాన్ని నిందించడం సరికాదన్నారు. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడులో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా, అమాయక ప్రజలను ఇంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని అన్నారు. గురువారం జమ్మూలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. జమ్మూకశ్మీర్‌లోని ప్రతి పౌరుడూ ఉగ్రవాది కాదు, ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవాడూ కాదు. శాంతి, సోదరభావాన్ని దెబ్బతీసేది కేవలం కొద్దిమంది మాత్రమే. మనం కశ్మీరీలందరినీ, ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూస్తే, ప్రజలను సరైన మార్గంలో నడిపించడం కష్టమవుతుంది" అని ఒమర్ వివరించారు. ఈ పేలుడు వెనుక ఉన్న అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, అయితే విచారణ పేరుతో అమాయకులను వేధించవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాద ఘటనల్లో డాక్టర్లు వంటి చదువుకున్న వారు పట్టుబడటంపై అడిగిన ప్రశ్నకు ఒమర్ బదులిస్తూ, "గతంలో మనం యూనివర్సిటీ ప్రొఫెసర్లను ఇలాంటి కేసుల్లో చూడలేదా? చదువుకున్న వారు ఇలాంటి పనుల్లో పాల్గొనరని ఎవరు చెప్పారు? వారు కూడా పాల్గొంటున్నారు" అని అన్నారు. అదే సమయంలో, ఈ ఘటనలో భద్రతా వైఫల్యం జరిగిందని ఒమర్ అబ్దుల్లా పరోక్షంగా ఆరోపించారు. "ఈ పేలుడుతో సంబంధం ఉన్న ఓ డాక్టర్‌ను గతంలో ఉద్యోగం నుంచి తొలగించినట్లు తెలిసింది. ఆ తర్వాత అతనిపై ఎలాంటి విచారణ జరిపారనే విషయం నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అతనిపై ప్రాసిక్యూషన్ ఎందుకు చేపట్టలేదు?" అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరిస్తున్నామని, ఇకముందు కూడా సహకరిస్తామని ఆయన తెలిపారు.

## భారత్‌తో యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నాం

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తమ దేశం రెండు దేశాలతో యుద్ధానికి సిద్ధంగా ఉందంటూ ప్రకటించారు. తూర్పు సరిహద్దులోని భారత్ పశ్చిమ సరిహద్దులో తాలిబన్లతో రెండు వైపులా యుద్ధానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నామంటూ ప్రకటించారు. ఓ బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 'మేము రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నాము. తూర్పు (భారతదేశం), పశ్చిమ సరిహద్దు (అఫ్ఘానిస్థాన్) దేశాలను రెండింటినీ ఎదుర్కోవడానికి మేము పూర్తి సన్నద్ధతతో ఉన్నాం. ఈ యుద్ధంలో అల్లా మాకు అన్ని విధాలుగా సాయం చేస్తాడు' అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పేలుడు ఘటన వేళ ఖవాజా వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కాగా,పాక్‌లో రెండు రోజుల క్రితం ఆత్మాహుతి దాడి ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌లోని ఓ కోర్టు ఆవరణలో కారులో బాంబు పేలింది. ఈ ఘటనలో 12 మంది మరణించగా.. 36 మంది

# వైసీపీని కార్నర్ చేస్తున్న జనసేనాని

**విజయవాడ :** ఏపీలో ఆ మూడు పార్టీలు కలవడానికి.. పవర్‌లోకి రావడానికి..కూటమి లాంగ్ లీవ్ స్లోగన్ బలంగా వినపడానికి ఆయనే కారణం. జనం మెచ్చిన నేతగా.. హైందవ సేనానిగా..మీరా మీరా మీసం తెప్పే భగత్‌సింగ్‌లాగా..ఏపీ పాలిటిక్స్‌లో నిత్యం ఓ వెలుగు వెలుగుతున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఆయన ఏం మాట్లాడినా..ఏ అంశం మీద రియాక్ట్ అయినా చర్చనీయాంశమే. లేటెస్ట్‌గా తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్‌పై పవన్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.శ్రీవారి లడ్డూ కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి సంబంధించిందన్న పవన్..దర్యాప్తులో బయటపడుతున్న అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ అనేది హిందూ సమాజాన్ని గ్భ్రాంతికి గురిచేస్తుందని..సనాతన పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిందే అంటూ మరోసారి వాయిస్ రేజ్ చేశారు. తిరుపతి లడ్డూ కేవలం తీపి పదార్థం కాదని..అది ఒక భక్తి భావన, ఆధ్యాత్మిక భావోద్వేగం అంటూ సెన్సేషనల్ ట్వీట్ చేశారు. లడ్డూ కానీ తిరుమల పవిత్రతను కానీ కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పవన్.తిరుమల లడ్డూ ఇష్యూపై దర్యాప్తు స్పీడప్ అయింది. కీలక వ్యక్తుల దర్యాప్తు వేళ..పవన్ ట్వీట్ చేయడం సమ్‌థింగ్ స్పెషల్‌గా మారింది. అయితే తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్ అందరి వేళ్లు..అప్పటి ప్రభుత్వంపై, గత టీడీపీ పాలకులవైపే చూపిస్తున్నాయి. ఓవైపు సిట్ టీమ్ దర్యాప్తు డిటేయిల్స్..న్యూస్ హెడ్‌లైన్‌గా మారగా..వైసీపీ కార్నర్ అవుతోంది. ఇప్పటికే అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డి విచారణకు హాజరవగా..టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి సిట్ నుంచి పిలుపురావడం కలకలం రేపుతోంది.సేమ్‌టైమ్ ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి వాంగ్మూలం ఇచ్చారన్న ప్రచారం నడుస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో పవన్ రియాక్ట్ అవడం అంటే..గత ప్రభుత్వంపై మరోసారి అటాక్‌కు దిగినట్లేనన్న టాక్ వినిపిస్తోంది. హిందుత్వ ఎజెండాతోనే పవన్ ట్వీట్ చేసినా..అది పూర్తిగా వైసీపీ తీరును ఎండగట్టేలా..హిందువుల మనసు గెలుచు కునేలా ఉందన్న గుసగుసలు



వినిపిస్తున్నాయి. మరోవైపు ఇప్పటికే వరుస కేసులు, నేతల అరెస్టులతో వైసీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. లేటెస్ట్‌గా నకిలీ లిక్కర్ కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. ఇక తర్వాత ఎవరు అనే చర్చ మొదలైంది. అయితే ఈసారి వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరును ప్రస్తావిస్తున్నారు కూటమి నేతలు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డిని గట్టిగానే టార్గెట్ చేశారన్న ప్రచారం సాగుతోంది.చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి ఆక్రమించిన అటవీ భూముల ఫొటోలను తీసినట్లు మొన్న క్యాబినెట్ భేటీలో చెప్పుకొచ్చారు. పెద్దిరెడ్డి లెక్కలన్నీ తీస్తున్నామని కూడా పవన్ అన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కల్యాణ్ ఎవరిపై వ్యక్తిగతంగా టార్గెట్ చేయరు. కానీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెద్దిరెడ్డిని నిన్ను వదలా అంటున్నారు.నిజానికి పెద్దిరెడ్డి, చంద్రబాబుకు మధ్య ఏళ్ల నాటి వైరం ఉందంటారు. కానీ సీబీఎన్ రాజకీయ ప్రత్యర్థిపై పవన్ ఫోకస్ పెట్టడం చర్చనీయాంశంగా మారుతోంది. 2024 ఎన్నికల్లో పిఠాపురంలో పవన్‌ను ఓడించేందుకు పెద్దిరెడ్డి ఫ్యామిలీ..ఎస్పెషల్‌గా ఎంపీ మిథున్ రెడ్డి ప్రయత్నం చేశారని గుర్తు చేస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో కూడా పవన్ మిథున్‌రెడ్డి పేరును ప్రస్తావించారు. ఆ తర్వాత పవన్ గెలిచారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఏరి కోరి అటవీ శాఖను తీసుకున్నారు పవన్. పెద్దిరెడ్డి లెక్క తేల్చడానికి పవన్ అటవీశాఖను తీసుకున్నారన్న ప్రచారం కూడా ఉంది. ఆ ప్రచారానికి తగ్గట్టుగా ఇప్పుడు దూకుడు కనిపిస్తోంది. ఇలా ఆల్ రౌండర్‌గా టీమ్ కూటమిని ఎప్పుడూ లైమ్‌లైట్‌లో ఉంచుతున్నారు సేనాని. ఆయన దూకుడు..అంతకు మించి వ్యూహం..కూటమికి ఇంకెంత అడ్వాంటేజ్‌గా మారుతుందో చూడాలి మరి.

# ఆత్మ పరిశీలనలో తప్పొప్పులు గుర్తించిన ప్రవీణ్ ప్రకాష్


**విజయవాడ :** మాజీ అధికారి ప్రవీణ్ ప్రకాష్ జగన్ హయాంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలపై మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు , మాజీ అధికారి జాస్తి కృష్ణకిషోర్‌లకు పబ్లిక్‌గా క్షమాపణలు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్న ప్రవీణ్ ప్రకాష్, తన తప్పులను ఒప్పుకుంటూ భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేస్తూ వీడియో విడుదల చేశారు. 30 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్‌తో అనుబంధం కలిగి ఉన్నాను. ఒక్క రూపాయి కూడా అవినీతి ద్వారా సంపాదించలేదు. ఎప్పుడూ చట్ట విరుద్ధంగా ఫైల్‌లలో నోటింగ్ చేయలేదు, అనుమతి ఇవ్వలేదు. నా జూనియర్లకు కూడా అలాంటి సూచనలు చేయలేదు అని అన్నారు. గత ఏడాది జూన్-జూలైలో విజయవాడలో ఉండగా సోషల్ మీడియాలో తీవ్ర ట్రోలింగ్‌కు గురికావడంతో మానసికంగా కుంగిపోయానని, అది ఎఖీూ తీసుకోవడానికి కారణమైందని వెల్లడించారు. అక్టోబర్‌లో ఢిల్లీకి వచ్చిన తర్వాత ఏడాది పాటు ఆత్మపరిశీలన చేశానని, తన తప్పులను గుర్తించానని చెప్పారు.2000-2004 మధ్య గుంటూరు, విజయవాడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో ప్రజల నుంచి ఎంతో ప్రేమ, ఆదరణ, హీరో వర్షిప్ లభించిందని ప్రవీణ్ ప్రకాష్ గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, లండన్, న్యూయార్క్, వాషింగ్టన్, కెనడాలలో కూడా గుంటూరు-విజయవాడ ప్రజలు నన్ను గుర్తుపట్టి ఆప్యాయంగా మాట్లాడేవారు. అది నాకు ఆక్సిజన్ లాంటిది, పని చేయడానికి ప్రేరణ అని అన్నారు. అయితే, సడెన్‌గా ఆ ఆదరణ ట్రోలింగ్‌గా




మారడం తనలో మానసిక ఆందోళన కలిగించిందని, ఆత్మపరిశీలనలో సమాజం తనపై పెట్టుకున్న అంచనాలకు తగ్గట్టు వ్యవహరించలేకపోయానని గ్రహించానని చెప్పారు.ముఖ్యంగా 2020లో జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నప్పుడు వచ్చిన ఒక ఫైల్ గురించి ప్రవీణ్ ప్రకాష్ వివరించారు. డీజీపీ కార్యాలయం నుంచి వచ్చిన ఆ ఫైల్‌లో అడిషనల్ ఏబీ వెంకటేశ్వరరావు (1989 బ్యాచ్ ఎఖూ)పై డిసిప్లినరీ యాక్షన్ సిఫార్సు చేసిన అంశానికి సంబంధఇంచినది. "చార్జెస్ ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా కనిపించాయి. కానీ ప్రాక్టీస్‌లో అలాంటివి ఆమోదయోగ్యమే. ఉదాహరణకు, గవర్నమెంట్ వాహనాన్ని ప్రైవేట్ పనికి ఉపయోగించినప్పుడు చెల్లింపు చేయాలని రూల్ ఉంది. కానీ 30 ఏళ్ల కెరీర్‌లో ఎవరూ అలా చేయరు, అది సాధారణమే" అని వివరించారు.అయితే, ఆ ఫైల్‌ను చట్టపరమైన దృక్కోణం నుంచి మాత్రమే పరిశీలించి, యాక్షన్ సిఫార్సు చేశానని, ఇప్పుడు అది తప్పని గ్రహించానని ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. "ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో ఉన్న నాకు సమాజం ఎక్స్‌పెక్టేషన్ ఎథిక్స్, మొరాలిటీ లెన్స్‌తో ఫైల్‌లు పరిశీలించాలి. రోల్ రివర్సల్ టెస్ట్ అప్లై చేస్తే ? ఆ చార్జెస్ నాపై ఉంటే న్యాయమా? ? అని ఆలోచిస్తే, ఆ ప్రతిపాదనను తిరస్కరించాల్సింది" అని చెప్పారు. ఇలాంటి పరిస్థితే జాస్తి కృష్ణకిషోర్ కేసులో కూడా జరిగిందని, ఆ ఇద్దరికీ తన నిర్ణయాల వల్ల మానసిక, సామాజిక బాధలు కలిగాయని పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. "ఏబీ వెంకటేశ్వరరావు , కృష్ణకిషోర్ లకు ఫోన్ చేసి సారీ చెప్పాను. కానీ మనిషి సామాజిక జీవి కాబట్టి, పబ్లిక్‌గా కూడా క్షమాపణలు చెబుతున్నాను. మీరు మీ మనసులో నన్ను క్షమించండి" అని భావోద్వేగంగా అన్నారు. ఢిల్లీలోని స్నేహితులు ఈ అపాలజీపై ప్రశ్నించగా, "ఇది నా స్వార్థపరమైన చర్య కాదు. వారి బాధలను తిరిగి తీసుకురాలేను, కానీ నా మనసు శుభ్రం చేసుకోవాలి. భవిష్యత్తులో నా కెరీర్ 2.0లో ఎథిక్స్, మొరాలిటీ లెన్స్‌తోనే నిర్ణయాలు తీసుకుంటాను" అని సమాధానమిచ్చారు.

# కాపులప్పాడులో ఐటీ క్యాంపస్

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలోని కాపులుప్పాడలో మరో అత్యాధునిక ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. క్వార్బ్ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ ఈ ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ సుమారు రూ. 115 కోట్లు పెట్టుబడి రానుంది. ఈ క్యాంపస్ ద్వారా ప్రత్యక్షంగా 2 వేల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.ఈ కొత్త క్యాంపస్‌లో అడ్వాన్స్‌డ్ డిజిటల్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ), మెషిన్ లెర్నింగ్ (ఓఒ), క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి కీలక విభాగాలపై దృష్టి సారించనున్నారు. ప్రభుత్వం ఈ సంస్థకు ఎకరం రూ. కోటి చొప్పున, మొత్తం 4 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.క్వార్బ్ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ సంస్థ రెండేళ్లలో క్యాంపస్ తొలి దశ కార్యకలాపాలను ప్రారంభించాలని, అలాగే మొత్తం ప్రాజెక్టును ఐదేళ్లలో పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ప్రకారం ఈ సంస్థకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలను అందించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులను ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండీ మరియు ఏపీఐఐసీ ఎండీలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.విశాఖలో 1.35 లక్షల కోట్లతో గూగుల్ కు చెందిన



అనుబంధ సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో ఇటీవల ఒప్పందం చేసుకుంది. ఆపై మరో కంపెనీ సైతం దాదాపు 80 వేల నుంచి లక్ష కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పలు ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖలో ఐటీ క్యాంపస్, డేటా సెంటర్లు ఏర్పాటు చేయడాని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దాంతో కొంత కాలానికే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. క్వార్బ్ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ సంస్థ రెండేళ్లలో క్యాంపస్ తొలి దశ కార్యకలాపా లను ప్రారంభించాలని, అలాగే మొత్తం ప్రాజెక్టును ఐదేళ్లలో పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ప్రకారం ఈ సంస్థకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలను అందించా లని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులను ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండీ మరియు ఏపీఐఐసీ ఎండీలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఆపై మరో కంపెనీ సైతం దాదాపు 80 వేల నుంచి లక్ష కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పలు ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖలో ఐటీ క్యాంపస్, డేటా సెంటర్లు ఏర్పాటు చేయడాని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దాంతో కొంత కాలానికే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఏపీకి పెట్టుబడుల వరద

-మొదటిపేజీ తరువాయి

సీఎం సమక్షంలో ఈ పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ -ఈడీబీ ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సీఎండీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ ఎనర్జీ, హైబ్రీడ్ సొల్యూషన్స్ రంగాల్లోనూ పెట్టుబడులతో ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. డెడికేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ పార్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరోవైపు రామాయపట్నం వద్ద అత్యాధునిక ఫర్నిచర్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు స్వీడన్‌కు చెందిన జూల్ గ్రూప్ ముందుకు వచ్చింది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థ రెన్యూ పవర్ రాష్ట్రంలో రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూ పవర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఇంధన రంగంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూ పవర్ సంస్థ తిరిగి కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలు కుదుర్చుకుంది. గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్... మొత్తంగా రూ.82,000 కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనుంది. తైవాన్ ప్రతినిధి బందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని సీఎం తైవాన్ బందానికి వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ల నిర్వహణకు ఎన్‌కే అగర్వాల్ రూ.1 కోటి విరాళాన్ని ముఖ్యమంత్రికి అందించారు.

## క్రెడిట్ చోర్ చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. "మీరు ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా మీరు ఇవ్వలేదు. ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించలేదు. ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు మా హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవే. మరో 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకూ మా హయాంలోనే కట్టించినవే. శ్లాబ్ కంటే కింద స్థాయిలో మరో 66,845 ఇళ్లు మా హయాంలో నిర్మాణంలోఉన్నవే. ఇవికాక అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లలో ఒకేరోజు గృహప్రవేశాలతో మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. ఇన్ని వాస్తవాలు కళ్ళముందే ఉన్నా%ా% అసలు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఏమీ చేయనట్టుగా, మీరే అన్నీ చేసినట్టుగా పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్న మీ స్కీం చాలా హేయం! ..మా హయాంలో 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల ఇళ్ల పట్టాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చి, వారి పేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించాం. 21.75 లక్షల ఇళ్లను శాంక్షన్ చేయించి%ా%కోవిడ్‌లాంటి మహమ్మారి ద్వారా తలెత్తిన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ 9 లక్షలకుపైగా ఇళ్లను మా హయాంలోనే పూర్తిచేసినా, అన్నీ మీరే చేశారన్నట్టుగా మీరు చెప్పడమే కాకుండా, మీ ఎల్లోమీడియా ద్వారా ప్రచారం చేయించుకుని, ఆ క్రెడిట్ కొట్టేయాలనుకుంటున్న మీ స్కీం చాలా హేయం ..చంద్రబాబూ.. మేము 31.9 ఇళ్ల పట్టాలను ఇచ్చి, అందులో 21.75లక్షల ఇళ్లు శాంక్షన్ చేయించి కట్టడం మొదలుపెట్టాం. మిగిలిన ఆ 10 లక్షల ఇళ్ల స్థలాల్లో పేదలకు ఇళ్లు కట్టించి ఇచ్చే కార్యక్రమానికి పూనుకోకుండా, ఆ ఖాళీ స్థలాలను లాక్కునే కార్యక్రమం చేస్తున్న మీరు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, నిస్సిగ్గుగా క్రెడిట్ చోరీకి పాల్పడ్డం అత్యంత హేయం!. ఒకరి కష్టాన్ని కొట్టేయడంలో, ఒకరి ఐడియాను మీదిగా చెప్పుకోవడంలో, ఆ పేదల ఇళ్లస్థలాలను సైతం లాక్కునే ప్రయత్నం చేయడం, అసలు ఆ క్రెడిట్ చోరీలో మీకు మీరే సాటి" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు.

## విశాఖకు త్వరలో 30 వేల ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి

గెలిచిన వాళ్లు ఇక్కడే ఉన్నారన్నారు. పార్లమెంట్ పరంగా చూసుకుంటే స్థానిక ఎంపీ భరత్ అత్యధిక మెజార్టీతో గెలిచారని గుర్తు చేశారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైద్రాబాద్‌ను ఎలా అభివృద్ధి చేశారో.. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌ను సైతం చేసి చూపిస్తారని తెలిపారు. మొన్న జరిగిన యోగాంధ్ర అద్భుతంగా నిర్వహించినట్లు వివరించారు. త్వరలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్.. ఆ పాత్ర ఎంతో ఆకట్టుకుంది

-మొదటిపేజీ తరువాయి

ఎంతో ఆశ్చర్యకరమైనవి. ఈ పుస్తకం శేషాచలం ప్రాంతం, తూర్పు కనుమలలో ఎర్రచందనం దోపిడీ గురించి చెబుతుంది. మన విలువైన సహజ వనరులను వ్యవస్థ ముందే ఎలా దోచుకున్నారో చూపిస్తుంది. రాజకీయాల వెనుక దాక్కున్న కొంతమంది నాయకులు పూర్తి స్థాయి మాఫియా బాస్‌లాగా ఎలా వ్యవహరించారో ఇది వెల్లడిస్తుంది. వారిలో ఒక పాత్ర నా దృష్టిని ఆకర్షించింది. దాదాపు ఒక సినిమాలాగా ఎర్రచందనంపై దురాశతో అధికారాన్ని వాడుకుని ఓ చిన్న కాంట్రాక్టర్ మొత్తం నేర సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించాడో చూపించాడు రచయిత. మీరు ఆ పుస్తకం చదివినప్పుడు, నేరాన్ని అర్థం చేసుకోలేరు. భూమి, అడవులు, ప్రకృత, ప్రజలపై ద్రోహాన్ని అనుభవిస్తారు' అని పవన్ కల్యాణ్ తెలిపారు. కాగా, గత శనివారం నాడు తిరుపతి మంగళంలో ఎర్రచందనం గోడౌన్లను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. గ్రేడ్ల వారీగా ఎర్రచందనం వివరాలను అధికారులను అడిగి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు. స్మగ్లింగ్‌కు గురికాకుండా ఎర్రచందనాన్ని కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించారు. వైసీపీ పాలనలో రూ.5వేల కోట్ల మేర ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగి ఉంటుందని ఆరోపించారు. దాదాపు లక్షా 30 వేల చెట్లను నరికేశారని తెలిపారు. స్మగ్లింగ్‌ను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని.. ఆ చెట్లను అందరం కలిసి కాపాడుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. అందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సైతం ఏర్పాటు చేసిన విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేశారు.

## ఏపీలోనూ ఢిల్లీ ఉగ్రలింక్‌లు

**విజయవాడ :** ఢిల్లీలోని రెడ్ ఫోర్ట్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో వెలుగులోకి వచ్చిన వివరాలతో పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద సానుభూతిపరులను పట్టుకుంటోంది. బుధవారం ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ విస్తృత సోదాలు చేపట్టింది. గుంటూరు, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల్లో ఉగ్ర మూలాలు, రాడికలైజేషన్ నెట్‌వర్క్‌లపై అనుమానంతో అధికారులు దాడులు చేశారు. 5 మందిని డిటేన్ చేసి, ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్, రాడికల్ మెటీరియల్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఏపీలో -కొరసాన్ మూలాలు బయటపడ్డాయి. ఢిల్లీ పేలుడుకు ఏపీ లింక్ ఉందా అనే అనుమానంతో జాతీయ దర్యాప్తు సంస్థ ఆదిశగా విచారణ చేస్తోంది. రాష్ట్ర పోలీస్, యీలతో కలిసి ఈ ఆపరేషన్ జరుగుతోందిఢిల్లీ హెడ్‌క్వార్టర్స్ నుంచి వచ్చిన స్పెషల్ టీమ్‌లు మంగళవారం తెల్లవారుజామున 5:30 గంటలకు ఏపీలోని మూడు కీలక ప్రాంతాల్లో సోదాలు ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. గుంటూరులో అహ్మద్ అలీ అనే యువకుడి ఇంటిపై దాడి చేసి, ఎూఎూ ప్రచార మెటీరియల్, టెలిగ్రామ్ చాట్ లాగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అతన్ని డిటేన్ చేసి, విచారణ చేస్తున్నారు. గతంలో ఈ యువకుడు రాడికలైజేషన్ గ్రూపుల్లో చాట్‌లు చేసినట్టు తేలింది. విజయనగరం మదరసాలో మూలాలు ఉన్నాయనే ఇంటెలిజెన్స్ ఆధారంతో జాతీయ దర్యాప్తు సంస్థటీమ్ సోదాలు చేసింది. ముగ్గుర్ని డిటేన్ చేశారు. విశాఖపట్నం మధురవాడ, మునసవాడలో రెండు ఇళ్లలో దాడులు చేశారు. ఇద్దరు బ్రోకర్లను అదుపులోకి తీసుకున్నారు. వీరు రాడికలైజ్డ్ యువకులను రిక్రూట్ చేసి, ఢిల్లీ పేలుడుకు లాజిస్టిక్ సపోర్ట్ ఇచ్చినట్టు అనుమానం. గత నెలలో ఏపీలోని విజయనగరంలో కాన్స్పిరసీ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఇక్కడ ఇద్దరు మౌల్వీలు ఆన్‌లైన్ రాడికలైజేషన్ చేసి, యువకులను రిక్రూట్ చేసినట్టు తేలింది. గుంటూరు, విశాఖలో కూడా మూలాలు బయటపడినందున విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఏపీ డీజీపీ ఆదేశాల మేరకు బాంబ్ స్క్వాడ్‌లు, యీ టీమ్‌లు విజయవాడ, విశాఖ, తిరుపతి వంటి ముఖ్య నగరాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. పబ్లిక్‌కు "సస్పిషియస్ ఆబ్జెక్టులు కనిపిస్తే 100 డయల్ చేయండి" అని సూచించారు. రాడికలైజేషన్ గ్రూపులు, ఫండింగ్ సోర్సెస్‌పై ఎన్ఐఏ దృష్టి పెట్టింది.

# చంద్రబాబు ఒక క్రెడిట్ చోర్ ఇళ్ల ప్రారంభోత్సవంతో మరోసారి తేటతెల్లం

**3 లక్షల ఇళ్లలో ఒక్క ఇల్లు అయినా కట్టించావా?**
**గజంస్థలంఅయినా పేదల కోసం కొన్నావా?**
**అయినా అంత నిస్సిగ్గుగా ఎలా చెప్పుకుంటావు?**
**గత ప్రభుత్వ హయాంలోనే ఆ 3 లక్షల ఇళ్ల నిర్మాణం**
**వాటిలో ఆనాడే 1,40,010 ఇళ్లు దాదాపు పూర్తి**
**శ్లాబ్ లెవెల్ వరకు మరో 87,380 ఇళ్ల నిర్మాణం**
**వివిధ దశల పనులతో మిగిలిన 66,845 ఇళ్లు**
**అయినా 3 లక్షల ఇళ్లు తామే కట్టినట్లు సీఎం బిల్డప్**
**పచ్చి అబద్ధాలతో చంద్రబాబు ఇళ్ల కలరింగ్**
**అందుకే చంద్రబాబు క్రెడిట్ చోర్ అనేది సుస్పష్టం**
**హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి.**

**హైదరాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి** గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు, వారికి పక్కా ఇళ్లకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, ఆ దిశలో 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల ఇళ్ల పట్టాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చి, వారి పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా, 21.75 లక్షల ఇళ్లు శాంక్షన్ చేయించి కట్టడం మొదలుపెట్టారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి వెల్లడించారు. రెండేళ్లు కోవిడ్ మహమ్మారి సంక్షోభాన్ని ఎదుర్కొంటూ 9 లక్షలకుపైగా ఇళ్లను వైయస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తి చేసిందని ఆయన తెలిపారు. నిన్న (బుధవారం) చంద్రబాబు ఆర్భాటంగా ప్రచారం చేసి ప్రారంభించిన 3,00,092 ఇళ్లలో, గత ప్రభుత్వ హయాంలోనే 1,40,010 ఇళ్లు దాదాపు పూర్తి కాగా, శ్లాబ్ లెవెల్ వరకు 87,380 ఇళ్ల నిర్మాణం జరిగిందని, ఇంకా వివిధ దశల పనులతో మిగిలిన 66,845 ఇళ్లు ఉన్నాయని గుర్తు చేశారు. అయినా 3 లక్షల ఇళ్లు తామే కట్టినట్లు పచ్చి అబద్ధాలతో సీఎం చంద్రబాబు బిల్డప్ ఇస్తున్నారని, అందుకే ఆయన క్రెడిట్ చోర్ అనేది మరోసారి తేటతెల్లం అయిందని హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన జి.శ్రీకాంత్‌రెడ్డి తేల్చి చెప్పారు.

ప్రెస్‌మీట్‌లో వైయస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంకా ఏం మాట్లాడారంటే..:

**చంద్రబాబూ మీ స్కీం హేయం:**

గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేపట్టడమే కాకుండా.. 2023, అక్టోబరు 12న, ఒకేసారి 7,43,396 గృహ ప్రవేశాలతో ఒక చరిత్ర సృష్టించింది. అది కళ్ల ముందు కనిపిస్తున్న వాస్తవం. అయినా వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఏమీ చేయనట్టుగా, అన్నీ తానే చేసినట్లుగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న సీఎం చంద్రబాబు స్కీం అత్యంత హేయం.

తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి 18 నెలల్లో స్వయంగా నిర్మించిన 3 లక్షల 92 ఇళ్లు ఒకేరోజు లబ్ధిదారులకు అందజేసినట్టు ప్రచారం చేసుకున్న చంద్రబాబు, అందుకోసం కనీసం గజం స్థలం కొని, సెంటు భూమి అయినా పేదలకు మంజూరు చేసి ఉంటే చూపాలి. అవేవీ చేయకుండా గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పూర్తయిన ఇళ్లకు రంగులేసి, అప్పటికే ఆ ఇళ్లలో ఉంటున్న వారికి మళ్లీ కీ ఇచ్చి, అవన్నీ తామే కట్టించి, గృహ ప్రవేశం చేయిస్తున్నామని సీఎం చంద్రబాబు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. రాయచోటిలో నిన్న (బుధవారం) ప్రారంభించిన ఇళ్లు గత మా ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయి. అందుకు తగిన ఆధారాలన్నీ ఉన్నాయి. అందుకే సీఎం చంద్రబాబు ఒక క్రెడిట్ చోర్.

**ఏడాదిన్నరగా ఏం జరుగుతోంది:**

గత ప్రభుత్వంలో నాటి సీఎం శ్రీ వైయస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల రద్దు. కొన్నింటి పేరు మార్పు. నాడు ఏర్పాటైన పరిశ్రమలను కూడా తామే తీసుకొచ్చినట్లు ప్రచారం చేసుకోవడం, రోజూ నిందలు వేయడం, దుష్ప్రచారం చేయడం మినహా, ఈ 18 నెలల కాలంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిందేమీ లేదు.

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి వాస్తవాలు దాచిన తండ్రీ కొడుకులు అదంతా తమ ఘనత అన్నట్లు మార్కెటింగ్ చేసుకున్నారు. నిజానికి గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే అదానీ డేటా సెంటర్ (ఇప్పుడు గూగుల్ డేటా సెంటర్) ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ మొత్తం పూర్తైంది. అందుకే అదానీ పేరు చెబితే, వైయస్సార్‌సీపీ ప్రభుత్వానికి క్రెడిట్ ఇవ్వాల్సి వస్తుందని గూగుల్ డేటా సెంటర్ అంటున్నారు. ఇంకా వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఒప్పందాలు జరిగితే, అవి కూడా తామే తీసుకొచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారు.

**ఇళ్లు. చంద్రబాబు నిస్సిగ్గు వ్యవహారాలు:**

సీఎం చంద్రబాబు నానా హంగామా చేస్తూ, ఆర్భాట ప్రచారంతో నిన్న (బుధవారం) ప్రారంభించిన 3 లక్షల ఇళ్లన్నీ గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే నిర్మించారు. వాటిలో చాలా వాటిని లబ్ధిదారులకు అందజేశారు కూడా. వాటిని కూడా తామే కట్టి, లబ్ధిదారులకు ఇస్తున్నట్లు చంద్రబాబు చెబుతున్నారు.

**అందుకు ఇవీ కొన్ని ఉదాహరణలు:**

అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లెకి చెందిన ఎస్.అల్తాబ్‌బేగం, హేమలతకు ఏప్రిల్ 28, 2022లో వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్లు మంజూరు చేస్తే, అప్పుడే వాటిని పూర్తి చేసుకున్నారు. వారికి రూఫ్ లెవెల్ వరకు బిల్లులు కూడా అప్పుడే మంజూరైనట్లు స్పష్టంగా కనిపిస్తున్నా, అవి తాము కట్టామని చంద్రబాబు చెప్పడం




సిగ్గుచేటు. అదే గ్రామంలో రాజీవ్‌నగర్ కాలనీలో 40 మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే 30 మందికి ఇళ్లు మంజూరయ్యాయి. అప్పుడే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నారు. ఆ ఇళ్లనే నిన్న చంద్రబాబు ప్రారంభించి తన ఘనత అన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. అలా నాడు జగన్‌గారు కట్టించి, మంజూరు చేసిన ఇళ్లను చంద్రబాబు తన ఖాతాలో వేసుకుని క్రెడిట్ కొట్టేసే కుతంత్రానికి తెర లేపాడు. శవాలు పూడ్చడానికి కూడా పనికి రావని గేలి చేసిన పెద్దమనిషి ఇప్పుడు అవే స్థలాల్లో వైయస్ జగన్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను తన ఖాతాలో వేసుకోవడానికి నానా పాట్లు పడుతున్నాడు.

**రాజధానిలోనూ పేదలకు చంద్రబాబు దగా:**

రాజధాని అమరావతి ప్రాంతంలో పేదలకు నాటి సీఎం వైయస్ జగన్ 52 వేల ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తే, వాటిని అడ్డుకోవడానికి చంద్రబాబు చేయని ప్రయత్నం లేదు. సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందని కోర్టులకెళ్లి అడ్డుకోవాలని చూసినా, జగన్‌గారు అవన్నీ ఎదుర్కొని పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశాడు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు పేదల పట్ల ఏమాత్రం దయ లేకుండా ఆ పట్టాలు రద్దు చేసి, పేదలకు దగా చేశారు.

**పెద్దిరెడ్డిగారు ఆ భూములపై ఆధారాలు చూపారు:**

మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక అటవీ భూములు కాజేశాడంటూ కూటమి నాయకులు ఆయన మీద పదే పదే బురద జల్లి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. తాను ఆ భూములు ఎలా సంపాదించానో తెలియజేస్తూ ఆయన అన్ని ఆధారాలు చూపించారు. అన్నింటికీ పెద్దిరెడ్డి వద్ద ఆధారాలున్నాయి. పెద్దిరెడ్డిగారి మీద ఏడాదిన్నరగా ఆరోపణలు చేస్తూనే ఉన్నా, ఇప్పటి వరకు ఏ ఒక్కదాన్నీ ఆధారాలతో నిరూపించలేక పోయారని జి.శ్రీకాంత్‌రెడ్డి గుర్తు చేశారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




చిన్నమండెం నవంబర్ 13 ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండల అధ్యక్షులు ముగిరెడ్డప్ప ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయంను కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మంత్రి గారి సతీమణి హరితమ్మగారు వారి సోదరుడు టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మరియు పాలఎకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు ఏపీఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి చిన్నమండెం మండల అధ్యక్షుడు మూగి రెడ్డప్ప, మరియు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిగారికి గజమాలతో, బాణ సంచాలతో ఘన స్వాగతం పలికిన చిన్నమండెం మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు

## వెల్దుర్తి గ్రంథాలయం లో రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు



**వెల్దుర్తి నవంబర్ 13 ( ప్రజా జ్యోతి ) రిపోర్టర్** వెల్దుర్తి లో ఈనెల 14వ తేదీ శుక్రవారం నుంచి 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కారించుకొని వెల్దుర్తి గ్రంథాలయంలో ఈనెల 14 వ తేది గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 17,18, తేదీలలో గ్రంథాలయం పై విద్యార్థులకు ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలు నిర్వహన, 20వ తేదీ వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని వెల్దుర్తి గ్రంథాలయ అధికారిణి తోటమ్మ తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో గ్రంథాలయ పాఠకులు,విద్యార్థులు, యువకులు పాల్గొనాలని గ్రంథాలయ అధికారిణి తోటమ్మ, వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్ కోరారు.

## పిపిపి విధానంపై వైసీపీ తప్పుడు ప్రచారం

: విక్రమ్


**ప్రజల అభివృద్ధే లక్ష్యమని జనసేన నేత దుర్గం బాలాజీ స్పష్టంలి**



**కర్నూల్ నవంబర్ 13 ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే, జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్) విధానంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని కోడుమూరు జనసేన ఇన్‌చార్జ్ సంధ్య విక్రమ్,దుర్గం బాలాజీ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ... విధానం రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసే మోడల్ అని, దీనిని అర్థం చేసుకోకుండా వైసీపీ నేతలు ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఏం కావాలో సీఎం చంద్రబాబు బాగా తెలుసని, ఆయన నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రగతిరథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలనే వైసీపీ ప్రయత్నాలు విఫలమవుతాయని వ్యాఖ్యానించారు. స్పష్టతతో, పారదర్శకతతో రాష్ట్ర పాలన సాగుతోందని, పిపిపి విధానాన్ని అమలు చేయడం ద్వారా మౌలిక వసతుల అభివృద్ధిసంధ్య వేగవంతం అవుతుందని అన్నారు. ప్రజలకు లాభం చేకూరే విధంగా మాత్రమే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని సంధ్య విక్రమ్ తెలిపారు.

# అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మార్మోగిన మహా అంబులం పూజ

అయ్యప్ప మాలధారణం నియమాల తోరణం రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అయ్యప్ప మాలధారణం నియమాల తోరణమని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ఎన్జీవో కాలనిలోగురువారం రాత్రి శ్రీ హరి డిగ్రీ కాలేజ్, శ్రీ వీరభద్ర జూనియర్ కాలేజ్ యాజమాన్యం మన్నూరు రాజశేఖర్ స్వామి, మన్నూరు హరిప్రసాద్ స్వామి, మన్నూరు అఖిల్ కుమార్ స్వామి గార్లు ఏర్పాటు చేసిన మహా అంబులం పూజ కార్యక్రమానికి వారు ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు విచ్చేసి శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు,ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ఆరోగ్య రక్ష అని అన్నారు. చిన్నా పెద్ద అని తేడా లేకుండా ప్రతివ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్థమన్నారు. ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడినజీవన విధానం , ధార్మిక భావాలు అలవడు తున్నాయన్నారు. కార్తీక మాసం చాలా విశిష్టమైనదని, నియోజకవర్గంలో కార్తీక మాసశోభ సంతరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబు గారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు .మహా అంబులం పూజ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం ఎంతగానో ఆకట్టుకొంది. అయ్యప్ప స్వామి, వినాయక స్వామి,సుబ్రమణ్యం స్వామి విగ్రహాలు ప్రత్యేక అలంకరణ గావించారు. అయ్యప్ప స్వామి గురు స్వాముల భక్తి పాటలతో ప్రాంగణం పులకరించింది. అంబులం పూజలో ఏర్పాటుచేసిన 18 మెట్ల మండపం అయ్యప్ప స్వామి భక్తులను ఎంతగానో ఆకర్షించింది. పూజలో పాల్గొన్న అయ్యప్ప



స్వాములు భక్తి పరవశంలో పరవశించి పొయ్యారు. పూజ కార్యక్రమం అనంతరం పూజ నిర్వహించిన మన్నూరు రాజశేఖర్ స్వామి, మన్నూరు హరిప్రసాద్ స్వామి, మన్నూరు అఖిల్ కుమార్ స్వామి గార్లు స్వాములకు బిక్షను ఏర్పాటు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లె నిద్ర తో ప్రజలకు మరింత చేరువగా పోలీసులు

**జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారుల పల్లె నిద్ర ... మైదుకూరు అర్బన్ పరిధిలోని వనిపెంట గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమం లో పాల్గొన్న సి.ఐ రమణారెడ్డి, సిబ్బంది**



**నవంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వనిపెంట గ్రామంలో మైదుకూరు అర్బన్ సి.ఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబర్ మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబరు నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళ వద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లలపై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని, సిబిఐ లేదా ఎన్ఫోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి, అమాయకుల నుండి డబ్బులను కొల్లగొడుతున్నారన్నారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోన్ కాల్ వస్తే సమాచారాన్ని డయల్ 112 లేదా 1930కు అందించాలన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలని, ఉత్తమ మార్గంలో నడిపి, ఉన్నత స్థానాలకు చేరుకొనే విధంగా చూడాలన్నారు. చదువుకొనే సమయంలో మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు అలవాటుపడకుండా ఒక కంట కనిపెట్టాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లూరు అర్బన్ 136.46 లక్షలు విలువగల డ్రైయిన్స్ నిర్మాణంకు భూమి పూజ కార్యక్రమంలో







ముఖ్య అతిథి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు

**కర్నూలు ప్రతినిధి తిరుపాలు ( ప్రజా జ్యోతి ) నవంబరు 13** కల్లూరు అర్బన్ 20 వ వార్డ్ బీటీఆర్ నగర్ డ్రైయిన్స్ నిర్మాణం కు37.46 లక్షలు,వాసవి నగర్ వేంకటేశ్వర స్వామి గుడి దగ్గర డ్రైయిన్స్ పనులకు 50.00 లక్షలు,టెలికం నగర్ సచివాలయం దగ్గర డ్రైయిన్స్ పనులకు కొరకు 49.00 లక్షలు దాదాపు రూ 136.46 లక్షల ల విలువ గల డ్రయిన్స్ ల నిర్మాణం కొరకు భూమి పూజల కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్య ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు అనంతరం టెలికం నగర్ పార్కు లో ఉన్న 51,52 సచివాలయాలను ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తనిఖీ చేసి ,సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అండగా ఉండి,అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయాలని తెలిపారు ఈ కార్యక్రమం లో నగర మున్సిపల్ కమిషనర్ పి విశ్వనాథ్ గారు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,19 వ వార్డ్ ఇంచార్జి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,ఓర్వకల్లు టీడీపీ మండల కన్వీనర్ బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి,బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎస్కే శ్రీనివాస రావు,వార్డ్ నాయకులు శ్రీకాంత్, చాంద్ బాషా రమేష్ యాదవ్, మహిళా నాయకురాలు వసుంధర, రాములమ్మ, స్వాములు, మరియు మున్సిపల్ అధికారులు, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# క్రెడిట్ చోరీ స్కాం.. చాలా బాగుంది బాబు

**చంద్రబాబు మీ కథ, స్క్రీన్, ప్లే,దర్శకత్వం విజయవంతం**
**జగనన్న చేసిన సంక్షేమాలను నేను చేశానని డప్పు కొట్టుకోవడంలో బాబు గారు దిట్ట**
**వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి నవంబర్ 13 ప్రజా జ్యోతి** పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ కూటమీ ప్రభుత్వం 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించకుండా ఒక్కరికి ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వకుండా దీనికోసం ఒక్కపైసా కూడా ఖర్చుచేయకుండా నేను ఇచ్చానని చెప్పుకోవడంలో బాబు గారు దిట్ట వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ ఒక్కరికి ఒక్క ఇల్లుకూడా మంజూరు చేయకుండా గత ప్రభుత్వం వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాలు శాంక్షన్ ఇళ్లను, జగనన్న ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్నవాటిని పట్టుకుని "బాబు గారు ఇళ్లన్నీ మేమే కట్టేశాం" అంటూ పచ్చి అబద్ధాలను కళ్లార్పకుండా, ఏ మాత్రం సిగ్గుపడకుండా, బల్లగుద్దీ మరీ చెప్తూఆ క్రెడిట్ మీదేనంటూ మీరు చేస్తున్న క్రెడిట్ చోరీ స్కీం హేయంగా ఉంది. ఇతరుల కష్టాన్ని తన గొప్పతనంగా చెప్పుకునేవాడు నాయకుడు కాదు, నాటకాల రాయుడు అంటారు. బాబు గారు మీరు ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా మీరు ఇవ్వలేదు. ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించ లేదు. ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు మా హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవే. మరో 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకూ మా హయాంలోనే కట్టించినవే. శ్లాబ్ కంటే కింద స్థాయిలో మరో 66,845 ఇళు మా హయాంలో నిర్మాణంలో ఉన్నవే. ఇవికాక అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లలో ఒకేరోజు గృహప్రవేశాలతో మ జగనన్న ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. ఇన్ని వాస్తవాలు కళ్ళముందే ఉన్నాఅసలు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఏమీ చేయనట్టుగా, మీరే అన్నీ చేసినట్టుగా పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్న మీ స్కీం చాలా హేయం! మా మా జగనన్న ప్రభుత్వం హయాంలో 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల ఇళ్ల పట్టాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చి, వారి పేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించారు జగనన్న. 21.75 లక్షల ఇళ్లను శాంక్షన్ చేయించికోవిడ్‌లాంటి మహమ్మారి ద్వారా తలెత్తిన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ 9 లక్షలకుపైగా ఇళ్లను జగనన్న ప్రభుత్వ హయాంలోనే పూర్తిచేసినా, అన్నీ మీరే చేశారన్నట్టుగా మీరు చెప్పడమే కాకుండా, మీ ఎల్లోమీడియా ద్వారా ప్రచారం చేయించుకుని,ఆ క్రెడిట్ కొట్టేయాలనుకుంటున్న మీ స్కీం చాలా హేయం బాబు గారూ..! జగనన్న ప్రభుత్వంలో మేము 31.19 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చి, అందులో 21.75లక్షల ఇళ్లు శాంక్షన్ చేయించి కట్టడం మొదలుపెట్టాం. మిగిలిన ఆ 10 లక్షల ఇళ్ల స్థలాల్లో పేదలకు



ఇళ్లు కట్టించి ఇచ్చే కార్యక్రమానికి పూనుకోకుండా, ఆ ఖాళీ స్థలాలను లాక్కునే కార్యక్రమం చేస్తున్న మీరు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి,నిస్సిగ్గుగా క్రెడిట్ చోరీకి పాల్పడ్డం అత్యంత హేయం బాబు గారు!ఒకరి కష్టాన్ని కొట్టేయడంలో, ఒకరి ఐడియాను మీదిగా కాపీ చెప్పుకోవడంలో,ఆ పేదల ఇళ్లస్థలాలను సైతం లాక్కునే ప్రయత్నం చేయడం,అసలు ఆ క్రెడిట్ చోరీలో మీకు మీరే సాటి బాబు గారు అని.వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు..

# సామాజిక న్యాయం - ఆత్మగౌరవం కోసం దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తున్నాం

**జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ నవంబర్ 18న సిపిఐ ఆందోళనలు విజయవంతం చేద్దాం సీపీఐ**



**అన్నమయ్య జిల్లా నవంబర్ 13 ప్రజా జ్యోతి** సామాజిక న్యాయం - ఆత్మగౌరవం కోసం దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ ,జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ నవంబర్ 18న సిపిఐ ఆందోళనలు విజయవంతం చేద్దామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ తెలిపారు. గురువారం కలకడ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద సీపీఐ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాదులు మితిమీరి పోతున్నాయి. దేశంలో మతోన్మాద పాలన సాగుతోంది. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగి పోతున్నాయి. అర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్న లలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారు.నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో-2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్) వారిపై జరిగిన నేరాలకు 67,789 కేసులు: షెడ్యూల్డ్ తెగల (ఎస్టి) వారిపై జరిగిన నేరాలకు 12,980 కేసులు నమోదవ్వగా, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరం. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరం. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమే. మోదీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకమైంది. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయి. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిం చాయన్నారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయి. గత స్థానిక సంస్థలలో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేలసంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బిసిలు కోల్పోయారు. తెలంగాణాలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకనుగుణంగా ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించింది. అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది.ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను హరించే దుష్ట శక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడేందుకు మనమంతా నడుంకట్టాలిని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ సహయ కార్యదర్శి నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముభారక్, డప్పు కలాకారుల సంఘం నాయకులు శ్రీనివాసులు, మహబూబ్ వలీ, సూరజ్ తదితరులు పాల్గొన్నారు

# వారం పదిరోజుల్లో పెన్నా పొర్లుకట్ట నిర్మాణాన్ని పూర్తిచేస్తాం.

**పెన్నా పొర్లుకట్టను పటిష్టంగా నిర్మాణం చేస్తున్నాము.**

**నవంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) :**నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాళెం గ్రామంలో పెన్నా పొర్లుకట్టను పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. భారీ తుఫాను వచ్చినా, ప్రజలకు ఇబ్బంది లేకుండా పొర్లుకట్టను ఎత్తు పెంచాము. గతంలో భారీ తుఫాన్లు వచ్చినప్పుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లడంతో పొర్లుకట్టను పటిష్టంగా నిర్మిస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మొన్న భారీ తుఫాను వచ్చినా ప్రజలకు ఎక్కడా ఏ ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో అందరం కలసికట్టుగా పనిచేశాం. కార్యకర్తలు, నాయకులు నిత్యం ప్రజల్లో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించండి. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ మండలం ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, సర్పంచ్,



ఎంపీటీసీ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద మహా అన్నదానం

**సుమారు 10 వేల మంది భక్తులకు అన్నదానం**



**కాకినాడ జిల్లా నవంబర్ 13 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద గురువారం ఆలయ కమిటీ సభ్యులు మాచపల్లి రవి,చదలవాడ బాబి,గౌతు జగన్నాధరావు,బుద్ధ సూరిబాబు,పెంటకోట నల్లబాబు,అలీషా,బొడ్డేటి అప్పారావు,తోట శేషుబాబు,గంధం బూరి,పాముల చంటి,వీరబాబు,నక్కా రమణల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు గోవర్ధనం కృష్ణమోహన్,గోవర్ధనం అంజిబాబు బాబా వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నప్రసాద నైవేద్యాన్ని నివేదించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు,జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు విచ్చేసి బాబా వారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ 32వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ షిర్డీ సాయినాధుని కృపా కటాక్షాలతో ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా విజయవంతంగా అన్నదాన కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. మహారాష్ట్ర నుండి ఒక పరమ సాధువు బాబా వారి విగ్రహాన్ని తీసికొచ్చి ప్రతిష్టించినప్పటి నుండి భక్తుల పాలిట కొంగు బంగారమై విశేష పూజలు అందుకుం టున్నారని తెలిపారు. కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాలతో పాటు వివిధ గ్రామాల నుండి బాబా వారి ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణం - పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**క్లీన్ అండ్ గ్రీన్ ట్రైనింగ్ కార్యక్రమంలో - ఎంపీడీఓ సుబ్బారెడ్డి**




**దువ్వూరు,నవంబర్ 13 ( ప్రజా జ్యోతి న్యూస్)** దువ్వూరు మండల ప్రజా పరిషత్ కార్యలయంలోని సభా భవనంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి క్లీన్ అండ్ గ్రీన్ ట్రైనింగ్ మండల ప్రజా ప్రతినిధులతో సమావేశం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ అనేది పరిశుభ్రత మరియు పచ్చదనం ద్వారా పర్యావరణాన్ని మెరుగుపరచడం, ప్రజారోగ్యాన్ని కాపాడటం మరియు సహజ వనరులను సంరక్షించడం. పరిశుభ్రమైన పరిసరాలు, సురక్షితమైన నీరు, వ్యర్థాల నిర్వహణ, చెట్ల పెంపకం, కాలుష్యాన్ని తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ హరికృష్ణ, మండలలోని సర్పంచులు,ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## రాచమల్లు ఆధ్వర్యంలో 8వ రోజు మొదలైన రిలే నిరాహార దీక్షలు



**నవంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్సిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గూత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ వై.యస్.ఆర్.సి.పి 1వ వార్డుకు చెందిన రాజేష్, ఓబులేసు, చందు, అంజన్, సుందరయ్య కాలనీ గంగాధర్, సుబ్బారావు ల ఆధ్వర్యంలో 8వ రోజు మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ దీక్షికు సంఘీభావం తెలిపిన వారిలో వై.యస్.ఆర్.సి.పి కి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, బొల్లవరం వెంకటేశ్వర ఆలయం మాజీ ఛైర్మెన్ గోన ప్రభాకర్, యాత్తపు శ్రీకాంత్, జంగమ్మయ్య యాదవ్ పలువురు నాయకులు మరియు కార్యకర్తలు ఉన్నారు.

## తేలు కాటుతో విద్యార్థిని మృతి



**ఎమ్మిగనూరు నవంబర్ 13(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని దైవందిన్నె గ్రామంలో కురువ సరస్వతి(13)తేలు కాటుతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే కురువ శేఖర్,శకుంతలమ్మ లకు ముగ్గురు కూతురులు ఒక్క కొడుకు ఉన్నారు పెద్ద కూతురు అయినా సరస్వతి బుధవారం పత్తి పొలంలో పనిచేస్తుండగా తేలు కాటు గురైంది విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గ్రామంలో చెట్టు పెట్టించారు నొప్పి తగ్గకపోవడంతో గురువారం ఉదయం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందింది.గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో సరస్వతి ఎనిమిది తరగతి చదుతువుంది.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మట్టి ఖర్చులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.గ్రామ టిడిపి నాయకులు రామాంజనేయులు, రామచంద్ర,ఆంజనేయ,కృష్ణ,చెవిటి రామాంజనేయులు, నసీర్ భాష, తిమ్మప్ప, వీఆర్వో వెంకటేశ్వర్లు,సుంకేసుల వెంకట్రాముడు పలువురు పరామర్శించారు.

## ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన లక్కిరెడ్డిపల్లి మండల జనసేన ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్




**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 13 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా చిన్నమండేం మండలం దేవగుడిపల్లిలో జరిగిన పేదల సొంతింటీ కళ సాకారంలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన 3 లక్షల గృహాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన గృహప్రవేశ వేడుకలకు అన్నమయ్య జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని లక్కిరెడ్డిపల్లి మండల జనసేన పార్టీ ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ గారు కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఒక సొంత ఇల్లు ఉండాలనే ఆకాంక్షతో అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు చేసి త్వరితగతిన ఇంటి నిర్మాణాలను పూర్తిచేసి పేదవారి సొంత ఇంటి కళను నెరవేరుస్తోంది ఈ కార్యక్రమంలో భాగంగానే నిన్న చిన్నమండెం మండలం దేవగుడి పల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సుమారు మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశాలు నిర్వహించి పేదల సొంతింటి కళను నెరవేర్చడం జరిగిందని నిమ్మనపల్లి పవన్ కుమార్ గారు అన్నారు.


# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి స్వామివార్ల మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన కార్యక్రమం....

**జి.కొండూరు:( నవంబర్ 13 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు)** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి, ఐ.డి.ఎ. ఇబ్రహీంపట్నం మండలం స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తీక బహుళ దశమి శుక్రవారం అనగా ది. 14-11-2025 తేదీ నుండి కార్తీక బహుళ త్రయోదశి సోమవారం అనగా ది. 17-11-2025వ తేదీ వరకు ఐడిఏ కొండపల్లిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి దేవస్థానమునందు చిత్తా నక్షత్రయుక్త మకర లగ్న పుష్కరాంశమందు సుముహూర్త సమయం ది.17-11-2025 ఉదయం 10-31 నిముషాల నుండి గంటలు 11-15 నిముషాల వరకు కుంభాభిషేక మహోత్సవములు జరుపబడునని,కావున యావన్మంది భక్తులందరు తప్పక విచ్చేసి వైదిక కార్యక్రమములందు పాల్గొని కుంభాభిషేక మహోత్సవం కనులారా తిలకించి స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించి, స్వామివారి అనుగ్రహం చేత ధర్మార్థ కామ మోక్షములు, అష్టైశ్వర్యములను, సకల విధ కార్యక్రమములను పొందగలరని కోరుచున్నామని, శ్రీ లక్ష్మీ గణపతి స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే వైదిక కార్యక్రమముల వివరములు ది. 14.11.2025 : శుక్రవారం సాయంత్రం 6 గంటలకు విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, అజస్రదీపారాధన, పంచగవ్యారాధన, ప్రాశన, దీక్ష స్వీకరణ, వాస్తు హోమం, మృత్యంగ్రహణ, అంకురార్పణ, నివేదన, హారతి, ఆశీర్వచనం, తీర్థప్రసాద వినియోగం. ది. 15.11.2025 శనివారం దయం 8 గంటలకు విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, అగ్ని మధనం, సర్వాగ్ని కుండేషు అగ్నిప్రతిష్టాపన, ఉక్తహోమమములు, ఉక్తహోమములు, ప్రధాన కలశము, పంచవింశ కుంభాసాదనం, అర్చన, నివేదన, హారతి. ఆశీర్వచనం. తీర్థప్రసాద వినియోగం. ది. 15.11.2025 : శనివారం సాయంత్రం: 6 గంటలకు నవగ్రహారాధన, నవగ్రహ హోమం. అగ్ని ఆరాధనలు, కలశాభిమంత్రణము, ఉక్తహోమలు, ప్రధాన హోమములు, ఆశీర్వచనం, తీర్థప్రసాద వినియోగం,అలాగే వైదిక కార్యక్రమముల వివరములు తేది. 16.11.2025 : ఆదివారం ఉదయం 8 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అగ్ని ఆరాధన, ఉక్తహోమములు, ప్రధాన హోమములు. స్వామి వార్లకు పంచామృతాభిషేకం, చతుర్దశ కలశ స్నపనం, అష్ట కలశ స్నపనం, అలంకరణ, నివేదన, ఆశీర్వచనం, తీర్థప్రసాద వినియెగం. ది. 16.11.2025 : ఆదివారం సాయంత్రం 6 గంటలకు అగ్న్యారాధన, ఉక్తహోమములు, శయనధివాసం, హోత్ర ప్రశంసనం, మహాశాంతి హోమం, ఆశీర్వచనం, తీర్థప్రసాద వినియోగం. ది. 17.11.2025: సోమవారం ఉదయం 8 గంటలకు విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, అగ్న్యారాధనం, ఉక్తహోమములు, ప్రధాన హోమములు, మహా పూర్ణాహుతి, ఆచార్యసన్మానం, ఆశీర్వచనం, ప్రధాన కలశములు, గం, 10-31 ని౹౹ల నుండి గం. 11-15 ని౹౹ల వరకు శుభముహూర్తమునకు కళావాహనం, కుంభాభిషేకం, అర్చన, నివేదన, హారతి, గోదర్శనం, ఉత్సవరులకు స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం, ఆశీర్వచనం, తీర్థప్రసాద వినియెగం.. మధ్యాహ్నం 12 గంటల నుండి విశేష అన్నప్రసాద వితరణ జరుగునని పై వైదిక కార్యక్రమములన్నియూ ఆగమప్రవర, ఆగమరత్న శ్రీ సుదర్శనం లక్ష్మీ నరసింహాచార్యులు, తిరుమల తిరుపతి దేవస్థానముల అనుబంధ దేవాలయం, నిమ్మకూరు, అర్చకులు మరియు అర్చకస్వామి శ్రీ సుదర్శనం హనుమత్ శేషసాయి, కొండపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని,కావున భక్తులందరు విచ్చేసి ఈ కార్యక్రమములో పాల్గొని తమ వంతు ధన, కనక, వస్తు రూపములలో తమ సహాయ సహకారములు అందించి శ్రీ స్వామివారి అనుగ్రహమునకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. సంప్రదిం చవలసిన ఫోన్ నెంబర్ :ఓ. రంగస్వామి : 9550864278



,సి.హెచ్. వెంకటేశ్వరరావు: 9247575429 , విజయబాబు 7702606655,అర్చకులు: 9490857836, సంప్రదించ వలసిందిగా శ్రీ లక్ష్మీ గణపతి స్వామి దేవస్థానం ఆలయ కమిటి వారు తెలిపారు.

## గ్రంధాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి



**రుద్రవరం నవంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** గ్రంథాలయ సంస్థ కర్నూలు వారి ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను రుద్రవరంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి జి శౌ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 14న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభంతో పాటు బాలల దినోత్సవం నిర్వహిస్తామన్నారు. 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు మాదక ద్రవ్యాలపై అవగాహన పుస్తకపఠన ప్రాముఖ్యత కార్యక్రమం ఉంటుందన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడంతో పాటు స్వాతంత్ర సమరయోధులపై వక్తల ప్రసంగాలు ఉంటాయన్నారు. 17న మన రాష్ట్రంలో స్వాతంత్ర పోరాటంపై ప్రముఖుల స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు ఉంటాయన్నారు. 18న స్వాతంత్ర ఉద్యమంపై విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలుఉంటాయన్నారు. ఈనెల 19న మహిళా దినోత్సవం, మహిళా సాధికారత పై చర్చ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 20న అక్షరాస్యత దినోత్సవం, డిజిటల్ లైబ్రరీల వినియోగంపై ధోరణి స్వీయ పఠ నము,( ఐ లవ్ రీడింగ్) అనే గౌరవప్రదమైన కార్యక్రమం, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు. అన్ని వర్గాల వారు ఈ వేడుకల్లో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 13** సోమవారం వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించినది మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి బుస్స కల్పన .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఎ) ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రాజ్యలక్ష్మి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మహిళలు స్వీయ సహాయక సమూహాల ద్వారా పొందుతున్న రుణాలను సమర్థవంతంగా వినియోగించి, సుస్థిరమైన జీవనోపాధులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్మార్ట్ కిచెన్ నిర్వహణ కోసం కమిటీలను ఏర్పాటు చేసి వాటిని విజయవంతంగా నడపాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఎమ్ ఎస్ ఇ సి సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎ పి డి గారు, ఎ పి ఎమ్, సి సి లు, అకౌంటెంట్, ఎమ్ ఎస్ ఇ సి సభ్యులు తదితరులు పాల్గోనారు

## 50 పడకల ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే అఖిలప్రియ




**ఆళ్లగడ్డ నవంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలో నూతన గదులతో అభివృద్ధి చేస్తున్న 50 పడకల ఆసుపత్రిని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్మిస్తున్న కట్టడాలను పరిశీలించారు. పనులను నాణ్యతగా నిర్వహించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాతను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 13 3. ఆచంట వేమవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి గీతాబాయి.





కొద్దిపాటి జాగ్రత్తలతో సంపూర్ణ ఆరోగ్యం. ప్రజాశక్తి ఆచంట. మానవుడు నిత్యజీవితం లో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే చాలా వరకు వైద్యుని అవసరం లేకుండా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి అన్నారు. ఆచంట మండలంలో వల్లూరు, ఆచంట వేమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గురువారం జిల్లా వైద్య శాఖ అధికారి జి గీతా బాయ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ ప్రోగ్రామ్కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ సి డి, సిడి, క్షయ, నిమోనియా, లెప్రసీ తదితర అంశాలపై రివ్యూ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిమోనియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వ్యాధి బ్యాక్టీరియా వైరస్ వల్ల వస్తుందని, నిమోనియా సోకిన రోగుల్లో, శరీర ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు, చలి విపరీతమైన దగ్గు ఉంటాయన్నారు. ఎవరికైనా నిమోనియా చోకిన ఎడల సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వైద్య సౌకర్యాలు పొందాలని సూచించారు. అనంతరం డెలివరీ వార్డులు, మందులు, ల్యాబ్, పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కే హైందవి, డాక్టర్ వినోద్ కుమార్, సిబ్బంది సరోజినీ ప్రసాద్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కాలనిలో తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

నడవాలంటేనే నరకయాతన



**పోడూరు, నవంబర్ 13,ప్రజా జ్యోతి న్యూస్( రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం చంద్రరాజు చెరువును ఆనుకొని ఉన్న జగనన్న కాలనిలో రోడ్లు అస్త వ్యస్తంగా మారాయి. రోడ్లు లేక కాలనీవాసులు నరకయాతన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఇటీవలే కురిసిన వర్షాలకు రోడ్లు అధ్వానంగా మారాయి. కాలనీ ఏర్పడి ఐదు సంవత్సరాలు అవుతున్నా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని నడవాలంటేనే నరకయాతనకు గురవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మారినా రోడ్లు అభివృద్ధి కి నోసుకోలేదని ప్రజలు మండిపడ్డారు. మట్టితో గుంతలతో ఏర్పడిఉన్న రోడ్లలో కాలనీ వాసులు ఎలానేడుస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనిలో సుమారు 74 ఇల్లు స్థలాలు కేటాయించారని, వాటిలో 56 మంది ఇల్లు నిర్మించు కున్నట్లు కాలనీవాసులు తెలిపారు. కనీసం గ్రావెల్ వేసి రోడ్డు మార్గం చూపాలని కోరారు. అధికారులు స్పందించకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు.తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు మార్గం చూపాలని కాలనీ వాసులు అధికారులను కోరారు.

## టిడిపికి బలమైన గ్రామంగా కొత్త వెల్లంటి గ్రామం అందరూ కలసి పనిచేసే ఏకతాటిపై ఉండండి




**నవంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )**నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొత్త వెల్లంటి గ్రామానికి చెందిన పలగాని శివకుమార్ రెడ్డి,ముప్పాల శ్రీహరి మరియు మారం రమేష్ రెడ్డి వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. నన్ను నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న ప్రతిఒక్కరికి అండగా ఉంటా. అందరం కలసికట్టుగా ఒక్కతాటిపై ఉండి, రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం కూటమిని నూటికి నూరు శాతం గెలిపించే దిశగా అడుగులు వేయాలి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.పై కార్యక్రమంలో కొత్త వెల్లంటి, పాత వెల్లంటి గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి దివ్యాంగుల కోసం సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభం



**నవంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నేటి నుంచి దివ్యాంగుల కోసం సదరు స్లాట్ బుకింగ్ ప్రారంభం కానున్నదని ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ తెలిపారు. మున్సిపల్ పార్కు వద్ద గురువారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు నేటి నుండి స్లాట్ - బుకింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విభిన్న ప్రతిభావంతులు ఇంతవరకు సదరం పొందనటువంటి వారికి నేటి నుండి స్లాట్ బుకింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, కావున మీ పరిధిలోని సచివాలయంలో కాని, మీ సేవల యందు కానీ స్లాట్ బుక్ చేసుకుని తదుపరి వారు ఇచ్చిన తేదీలు యందు క్యాంపుకు పాల్గొని సదరం సర్టిఫికెట్ పొందాలని సూచించారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ ఘనంగా 32వ వార్షికోత్సవం 10వేలు మంది భక్తులు కు అన్నదాన



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి జగపతినగరం గ్రామం లో వేంచేసి ఉన్న షిరిడీ సాయిబాబా ఆలయం వద్ద గురువారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాచపల్లి రవి మాజీ సొసైటీ చైర్మన్ చదలవాడ బాబి గౌతు జగన్నాథరావు పెంటకోట నల్లబాబు అలీషా బొడేటి అప్పారావు తోట శేషుబాబు గంధం బూరి పాముల చంటి వీరబాబు నక్క రమణ బుద్ద సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజవర్గం వైసీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు జగంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు నక్క అప్పలరాజు దాడి చినబుజి గౌతు చిన్న యల్లపు శివ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సాయి బాబా వార్షికోత్సవం పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం చేయడం సాయి బాబా భక్తి కి నిదర్శనం అన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుగ్గలి నందు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీ గోవింద నాయక్ తనిఖీ




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుగ్గలి నందు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీ గోవింద నాయక్ పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థుల యొక్క ఫలితాలు 100% రాబట్టడానికి కృషి చేయాలని వచ్చే ఏడాది 2025-26 సంవత్సరంలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలనుఅసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీ గోవింద నాయక్ పరిశీలించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో వచ్చే ఏడాది నిర్వహించే పదో తగరతి పరీక్షా కేంద్రంలో వసతులు, గదులు, బల్లలు, ఫ్యానలు, మంచి నీటి సౌకర్యంపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో ఆరా తీశారు. అలాగే పరీక్ష రాసే విద్యార్థులుకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగస్టిన్, పాఠశాల ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగింది. పాఠశాలప్రధానోపాధ్యాయులు అగస్టిన్ , అలాగే ఉపాధ్యాయులు తప్పకుండా పబ్లిక్ ఎగ్జామ్స్ లో 100% శాతం కృషి చేస్తాం అని కమిషనర్ గారికి తెలిపారు.

# ఎన్ఆర్ఐ దంపతుల కల సాకారం ఎమ్మెల్యే జయరాం కృషితో పల్లె పిల్లలకు విద్యా దీపం

**ఒకప్పుడు అమెరికాలో ఉన్న దంపతులు ఇప్పుడు వైటి చెరువులో సేవలే జీవితంగా మార్చుకున్నారు**
**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనంగా ప్రారంభం**

**గుంతకల్లు నవంబర్ 13 (ప్రజా జ్యోతి):** పల్లె పిల్లలకు విద్య అందాలనే ఆలోచన ఇరవై ఏళ్ల క్రితం మొదలై నేడు ఫలించింది. గుంతకల్లు మండలంలోని వైటి చెరువు గ్రామానికి చెందిన ఎన్నారై దంపతులు కావలి రామకృష్ణ , కావలి నాగదేవి ఒకప్పుడు అమెరికాలో స్థిరపడి ఉద్యోగా లు చేశారు. ఆ రోజుల్లోనే మన గ్రామ పిల్లలకు చదువు వెలుగు రావాలి అనే ఆశయంతో కోట్ల రూపాయల విలువైన రెండు ఎకరాల భూమిని పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారు. కానీ తరువాత ఎన్నో ప్రభుత్వాలు వచ్చి వెళ్లినా పాఠశాల పనులు అర్ధాంత రంగా ఆగిపోయి పోయాయి. పిల్లలు ఇరుకు గదుల్లోనే చదువుకోవాల్సి వచ్చింది. ఆ దృశ్యం ప్రతి గ్రామస్థుడినీ, ముఖ్యంగా ఆ దంపతుల హృదయాన్నీ కదిలించింది. ఇటీవల ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గ్రామాన్ని సందర్శిం చి పరిస్థితి చూసి వెంటనే ముందుకు వచ్చారు. తన సొంత నిధులతో పాటు కొంత మంది దాతల సహకారంతో దాదాపు 20 లక్షల రూపాయ లతో పాఠశాల భవనం నిర్మా ణం పూర్తి చేసి, దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పల్లె పిల్లల భవిష్యత్తు విద్యలో నే ఉంది.



ఎన్నారై దంపతుల దాతృత్వం అందరికీ ఆదర్శం కావాలి అని అన్నారు. రామకృష్ణ నాగదేవి దంపతులు మాట్లాడుతూ... మేము అమెరికాలో జీవించి నా, మనసంతా మన పల్లెలోనే ఉంది. ఇప్పుడు గ్రామంలోనే ఉంటూ పల్లె పిల్లలకు విద్యా సహాయం, సామాజిక సేవలే మా జీవితం. మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల స్ఫూర్తితో సేవ చేస్తున్నాం అని గర్వంగా చెప్పారు. వారు స్థాపించిన మహనీయుల సంస్కరణ సేవా సమితి ద్వారా గ్రామంలో పేద విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లు, బొమ్మలు, అవసరమైన సామగ్రి అందిస్తు న్నారు. వారికి తోడుగా డాక్టర్ సందే మాధవరావు కూడా ఈ సేవా కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి సేవలను గుర్తించి ఎమ్మెల్యే జయరాం రామకృష్ణను వ్యవసాయ మార్కెట్



యార్డ్ డైరెక్టర్‌గా నియమించడం విశేషం. గ్రామ ప్రజలంతా మన రామకృష్ణ, నాగదేవి దంపతులు పల్లెలో ఉండి చేసిన పని చరిత్రలో నిలిచిపోతుంది అని ప్రశంసల తో ముంచెత్తారు.

## దుత్తలూరు మండలం తెడ్డుపాడు గ్రామం లో చంద్రన్న ప్రమాద బీమా నగదు పంపిణీ కార్యక్రమం



**దుత్తలూరు నవంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి)డి. ప్రసాద్** దుత్తలూరు మండలంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కలిగి ఇటీవల మృతి చెందిన కుటుంబానికి ప్రమాద బీమా నగదును తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. తెదేపా సభ్యత్వం కలిగిన వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో దుత్తలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండేలా గురువారెడ్డిఆధ్వర్యంలోదుత్తలూరు మండలంలోని తెడ్డు పాడు గ్రామానికి చెందిన మేలింగి సురేష్ మృతిచెందగా నామిని అయినటువంటి ఆయన భార్య మేలింగి ప్రియాంక కు రూ. 5లక్షలు అందజేశారు కార్యక్రమంలో తెడ్డుపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నకేశవులు, సర్పంచ్ వెంకటరత్నం తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు మండల సర్వసభ్య సమావేశం.

**అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఆదేశించిన ఎంపీడీఓ.**

**పోడూరు, నవంబర్ 13,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 2గంటలకు జరుగునున్నట్లు ఎంపీడీఓ మంగా కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరవ్వాలని ఆమె కోరారు.

## సర్దార్ పటేల్ ఆలోచనలు నేటి యువతకు దిశానిర్దేశం జిల్లా కలెక్టర్



**బాపట్ల నవంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని అనుసరించి సమాజం, దేశాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బాపట్ల మున్సిపల్ పాఠశాల నుండి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ఐక్యతా ర్యాలీని ఆయన ప్రారంభించారు. దేశం నలుమూలలా ఉన్న రాష్ట్రాలను ఒకే జెండా కింద కలిపి భారత్ ఐక్యతకు పునాది వేసిన నేత సర్దార్ పటేల్ అని కలెక్టర్ పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్యం తర్వాత ఆయన చూపిన దూరదృష్టి వల్లే దేశం సమగ్ర అభివృద్ధి సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, ఉపసంచాలకులు కిరణ్మయి, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తాసిల్దార్ సలీమా బీజేపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అందరితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు.

## ప్రకాశం జిల్లా చీమకుర్తి లో ఆదివాసులపై దాడి ని ఖండించిన గుత్తి పట్టణంలోనే బిఎస్పి నాయకుడు




**గుత్తి నవంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని బిఎస్పి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం నందు నివాళులర్పించి దళితుల మీద, ఆదివాసుల మీద, నిత్యము దాడులు జరుగుతున్నందువలన నవంబర్ 3న కూడా ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం బండ్లపూడి గ్రామం లో , ఏసుదాసు అనే దళితుల మీద టీడీపీ వర్గానికి చెందిన సుబ్బారెడ్డి వర్గస్తులు అగ్రకులస్తులైనటువంటి వారు దళితుల మీద దాడి కట్టలతో కొట్టడం వారు దౌర్జన్యం ఎంతకాలం ఇలాంటివి జరుగుతాయని బీఎస్పీ పార్టీ నాయకులు ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ. రాయలసీమ ఇన్చార్జ్ గద్దల నాగభూషణ. గుంటకల్ నియోజకవర్గం. అధ్యక్షుడు విజయ్. బీఎస్పీ పార్టీ నాయకుడు మండల రామాంజనేయులు,గొజ్జపల్లి సుధాకర్. అనురాధ. గొందిపల్లి ఓబులేసు. కృష్ణ రంగయ్య, బాపనపల్లి సుంకన్న, గుత్తి కొండయ్య, బిఎస్పి పార్టీ నాయకులు దళితుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలస్థాయి ప్రాథమికోన్నత పాఠశాల ప్రతిభా పాటవ పోటీలు

**- దరఖాస్తు చేసుకున్న వారు హాజరుకావాలి**

**- యంగ్ స్టార్ యూత్ క్లబ్ సభ్యులు గుడ్ల చంద్రశేఖర్ రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** బాలల దినోత్సవం సందర్భంగా యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు శుక్రవారం నాడు ప్రాథమిక పాఠశాలల పిల్లలకు మండల స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించడం జరుగుతుందని యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల చంద్రశేఖర్ రావు తెలిపారు. ఈ పోటీలను మండల కేంద్రంలో గల దివ్యజ్ఞాన సమాజం మందిరంలో నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ ప్రాథమిక పాఠశాల నుండి 4,5 వ తరగతుల నుండి నలుగురి పిల్లలను కలిపి గ్రూప్ గా చేసి ఒక గ్రూపును మాత్రమే పంపవలెను అని తెలిపారు. టాలెంట్ టెస్ట్ గణితం , పరిసరాల విజ్ఞానం , సెమిస్టర్ -1 వరకు అయిన సిలబస్ ,జనరల్ నాలెడ్జ్ లపై ఈ పోటీలు నిర్వహించబడున్నారు. పరీక్షా సమయం ఒక గంట మాత్రమే నని ప్రతీపాఠశాలన్నుండి వచ్చిన గ్రూప్ ఒక పరీక్ష మాత్రమే ఇవ్వబడునని పేర్కొన్నారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు ఇద్దరు పాఠశాలలు ఉన్న వారికి ప్రథమ ,ద్వితీయ బహుమతులు , ఇద్దరు కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలకు ప్రథమ (రూ.1000) , ద్వితీయ ( రూ. 500) బహుమతులను వేర్వేరుగా అందజేయడం జరుగుతుందన్నారు..

## పొదలకూరులో చేనేతలకు పరిహారం ఎందుకు ఇవ్వరు.




**నవంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** బిజెపి పోరాడి ఏర్పాటు చేస్తున్న చేనేత కాలనీ లోనె వివక్ష కనబడుతుంది. చేనేతలకు తుఫాన్ సాయం పంపిణీలో వివక్షత కొనసాగుతుందని బిజెపి నేత మిడతల రమేష్ నెల్లూరు డిఆర్ఓ కు విజ్ఞప్తి చేశారు. పొదలకూరులో 27 సంవత్సరాల క్రితం బిజెపి ఆమరణ దీక్షతో చేనేత కాలనీ ఏర్పడింది.
110 కుటుంబాలు ఉండగా 40 కుటుంబాలు మగ్గం మీద ఆధారపడి జీవిస్తున్నాయి. ఆ రోజుల్లో అంబేద్కర్ కాలనీగా మేము నామకరణం చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాకాని రమణారెడ్డి కాలనీగా మార్చారు. ఆ పేరు చూసి అర్హులైన చేనేతలకు పరిహారం అందడం లేదో నని రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో 3800 కుటుంబాలు ఉండగా 800 కుటుంబాలకు మాత్రమే తుఫాన్ సహాయం అందించారు. జిల్లాలో అన్ని మండలాలలో చేనేతలు తమ గొంతుకను వినిపిస్తుండడంతో రెండవ జాబితా తయారు చేస్తున్నారు. ఈ జాబితాలో కూడా పొదలకూరు చేనేత కాలనీ ని చేనేత జ్యువలరీ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని రమేష్ డిఆర్ఓకు వివరించారు. ఈ కార్యక్రమంలో బుధవరపు బాలాజీ. చింత గింజల సుబ్రహ్మణ్యం. నరాల సుబ్బారెడ్డి. సోమ గోపాల్ నారాయణ యాదవ్. నాగేంద్ర సింగ్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## భూ రీ సర్వే ను తనిఖీ చేస్తున్న తహసిల్దార్




**రుద్రవరం నవంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** పారదర్శకంగా భూ రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ తెలిపారు. గురువారం మండలంలోని ఎల్లా వత్తుల గ్రామంలో నిర్వహిస్తున్న భూ రిసర్వే ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో భూ రీ సర్వే వేగవంతంగా జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు వారి భూములకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా కొలతలు వేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దన్నారు. ఆయన వెంటరీ సర్వే డూప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ ఉశేనయ్య, మండలం సర్వేయర్ నాగార్జున నాయక్, వీఆర్వోలు యువకాంత్, అంకాలయ్య, సర్వేయర్లు మహమ్మద్ రఫీ,అహమ్మద్ అలీ ఉన్నారు.

## సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకలకు హాజరైన తుగ్గలి నాగేంద్ర, గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి



**ప్రజా జ్యోతి తుగ్గలి** సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి ,శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకలు కేరళ రాష్ట్రం, త్రివేంద్రం సమీపంలోనే కోవెల బీచ్ లో వివాహ వేడుకలు గురువారం జరిగాయి. ఈ వివాహ వేడుకలకు కేరళ రాష్ట్రంలోనే మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు హాజరయ్యారు .వీరితోపాటు తుగ్గలి నాగేంద్ర, గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి లు కూడా వివాహ వేడుకలకు హాజరై వధూవరులు ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరైన వారందరికీ రామకృష్ణ ఆప్యాయతంగా స్వాగతం పలికారు.

## తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా గాలి నరేంద్ర ఎన్నిక.



**అనంతగిరి మండలం. నవంబర్ 13. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా గాలి నరేంద్ర ఎన్నికైనట్లు అరకు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు శివరామకృష్ణ. అరకు నియోజకవర్గం ఇంచార్జ్ సేవేరి దోన్నుదొరకలిసిఅరకు మండల కేంద్రంలో గురువారం నాడు నాయకులు. కార్యకర్తలు సమక్షంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి నరేంద్ర మాట్లాడుతూ పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ప్రజల చేరువగా బాపట్ల విజన్ కార్యాలయం



**బాపట్ల నవంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజలకు సమీపంగా ఉండి అభివృద్ధిని సమీక్షించే లక్ష్యంతో బాపట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ డా. వాసుదేవ వినోద్ కుమార్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రతి నియోజకవర్గంలో ప్రజలతో నేరుగా మమేకం కావడానికి ఈ యూనిట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి మంగళ, బుధ, శుక్రవారం ప్రజల కోసం కార్యాలయంలో అందుబాటులో ఉంటానని చెప్పారు. బాపట్లలో పర్యాటకం, ఆక్వా రంగం, విద్యా రంగం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సలీమా కమిషనర్ రఘునాథరెడ్డి పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## మండల కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా మజ్జి భీమరాజు.



**అనంతగిరి మండలం. నవంబర్ 13. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ మండల కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా మజ్జి భీమరాజును నియమించినట్లు అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దోన్ను దొర గురువారం నాడు ప్రకటించారు. భీమరాజు మాట్లాడుతూ నియోజకవర్గ నాయకులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## 58వగ్రంథాలయ వారోత్సవాలు.



**శిరివెళ్ల నవంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల టౌన్ నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రరియన్ సుజాత తెలిపారు. గురువారం నాడు ఆమె మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమాలలో పాల్గొన్న ప్రముఖులు మొదలైన వారిని స్మరించుట స్వాతంత్ర సమరయోధులపై వక్తల ప్రసంగాలు, 17న మన రాష్ట్రంలో స్వాతంత్ర పోరాటంపై ప్రముఖులు మరియు స్థానిక స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు, 18న విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసారచన, వ్యక్తిత్వ పోటీలు,19న మహిళా దినోత్సవం, 20న అక్షరాభ్యాసత దినోత్సవం డిజిటల్ లైబ్రరీ వినియోగంపై ధోరణి స్వీయ పట్టణంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రరియన్ సుజాత తెలిపారు.

# అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన సోమిరెడ్డి

**తోటపల్లి గూడూరు మండలం వరిగొండ పంచాయతీ రావూరువారికండ్రిగ ఎస్టీ కాలనీలో శ్రీ మహాలక్ష్మమ్మ ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాలుపంచుకున్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**నవంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది..అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నా. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేయించాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక పెండింగ్ పనులను మా నాయకులు పూర్తి చేయించారు..అదనంగా కొంత మొత్తాన్ని కూడా వెచ్చించారు. గుడి నిర్మాణం అద్భుతంగా జరిగింది. మా చిన్నాయన సోమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి వరిగొండ పంచాయతీకి 25 ఏళ్ల పాటు సర్పంచ్ గా వ్యవహరించారు. అప్పట్లోనే గిరిజన కాలనీ కోసం 5.50 ఎకరాలను ఉచితంగా అందించారు. ఇప్పుడు ఈ భూమి విలువ ఎకరా రూ.5 కోట్లకు పైనే గిరిజనుల కోసం అప్పట్లోనే ఇళ్లు మంజూరు చేసి కట్టించాం.ప్రజలకు అవసరమైన వసతులు కల్పించాం ఇంకా మరికొన్ని గిరిజన కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కావాలని కోరుతున్నారు భూముల విలువ పెరిగి భూసేకరణ కష్టంగా మారింది. అయినా గిరిజనులకు ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి అవసరమైన చర్యలు తీసుకుంటాం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలకే ఇళ్ల నిర్మాణాన్ని పరిమితం చేశారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రూ.2.30 లక్షలు ఇస్తుంటే దానిని తగ్గించేశారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక గిరిజనులకు రూ.75 వేలు పెంచి రూ.2.55 లక్షలు చేశారు. ఎస్సీ, బీసీలకు రూ.2.30 లక్షలకు పెంచి ఇళ్ల నిర్మాణానికి అండగా నిలుస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజనుల కోసం నిర్మించిన ఇళ్లు అత్యంత నాసిరకంగా ఉన్నాయి. కాలితో తంతే పడిపోయేలా కట్టిన ఆ ఇళ్లను పునర్నిర్మించేందుకు గట్టిగా చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల లబ్ధిదారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత పునర్నిర్మాణం చేపడతామని కాంట్రాక్టర్లు దిగొచ్చారు. అప్పట్లో రూ.2.30 లక్షల మొత్తాన్ని రూ.1.80 లక్షలకు తగ్గించి అందులోనూ అందినకాడికి భోంచేశారు. ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడి హౌసింగ్ శాఖను అవినీతికి అడ్డాగా మార్చేశారు. హౌసింగ్ శాఖను ప్రక్షాళన చేయడంతో పాటు పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేబాధ్యతను కూటమి ప్రభుత్వం చేపట్టింది.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి





**నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం**
**అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలి**
**రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు**

**నెల్లూరు, నవంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ) :** ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అధికారులను హెచ్చరించారు.రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం నెల్లూరుకు విచ్చేసిన ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు నగరంలోని పౌరసరఫరాల శాఖ స్టాక్ పాయింట్, ఇందిరాగాంధీనగర్ లోని రేషన్ షాపు, దర్గామిట్టలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ ను తనిఖీ చేసి 1/2 కేజీ చక్కెర ప్యాకెట్లలో గ్రామాల్లో చక్కెర తక్కువగా ఉండడాన్ని గుర్తించారు. హమాలీలతో జీతాల విషయమై మాట్లాడారు. చక్కెర తక్కువగా ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఇందిరా గాంధీ నగర్ లోని రేషన్ షాప్ ను తనిఖీ చేసి ఈ పోస్ మిషన్ లో సాంకేతిక లోపాలను గుర్తించారు. కార్డుదారులందరికి ప్రభుత్వ సూచించారు. దర్గామిట్టలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ను తనిఖీ చేశారు. గడువు ముగిసిన సాల్ట్ ప్యాకెట్లను గుర్తించి హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. మరుగుదొడ్లకు తలుపులు లేవని, శుభ్రంగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఫుడ్ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. కోడిగుడ్ల బరువు కూడా తక్కువగా ఉందని ఆయన గుర్తించారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో అశ్రద్ధగా ఉన్నా, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. రుచిగా, శుచిగా పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే వస్తువులను ముందుగా సరిచూసుకోవాలని, నిర్దిష్ట ప్రమాణాల మేరకు తూకం, వస్తువు గడువు తేదీ పరిశీలించుకోవాలని సూచించారు. రేషన్ షాపుల్లో గుర్తించిన సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పౌర సరఫరాల విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. తొలుత ఆర్ అండ్ బి అతిథి గృహంలో అధికారులతో ఫుడ్ కమిషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఫుడ్ కమిషన్ సభ్యులు వెంట డీఎస్ఓ లీలారాణి, డిఎం అర్జున్ రావు, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఐజాక్, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ, ఐ సి డి ఎస్ పిడి హేనాసుజన్, సమన్వయ అధికారి సైమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 12 గంటల పనిని రద్దు చెయ్యాలి

**రుద్రవరం నవంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్ ..** సిఐటియు కార్మికులకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 12 గంటల పని నీ పెంచుతూ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా చేసిన తీర్మానాన్ని కార్మికులంతా వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్ ,ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి రామచంద్రుడు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రం రుద్రవరం లోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సిఐటియు మండల 2,వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు అంగన్వాడీ యూనియన్ నాయకురాలు మనోజ ఆశా యూనియన్ జిల్లా నాయకురాలు కృపావతి అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న బాల వెంకట్ రామచంద్రుడు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కార్మిక చట్టాలను తుంగలో తొక్కి మన రాష్ట్ర లో కార్మికులను ప్రజలను బడా పారిశ్రామిక పెట్టుబడుదారులకు కట్టు బానిసల్లగా తయారు చేసే విధంగా 12 గంటల పని విధానాన్ని అసెంబ్లీలో తీర్మానం చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని ఎన్నికల ముందు కార్మికులకు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం కార్మికులు అలాగే వివోఏ వీఆర్ఏ స్వచ్ఛభారత్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారి ఉద్యోగ భద్రత కల్పించాలని వారిపై రాజకీయ వేధింపులు ఆపాలని వారికి కనీస వేతనం అమలు చేయాలని అలాగే రుద్రవరం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులకు 6 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని గ్రీన్ అంబాసిడర్ లందరికీ పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు .ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే సిఐటియు ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు పద్మ రాజ్యలక్ష్మి, రాఘవేంద్ర, ఆశ యూనియన్ నాయకురాలు చిన్నమ్మ, సుధారాణి వసంత సుజాత గ్రామపంచాయతీ



వర్కర్స్ యూనియన్ నాయకులు వసంత సుజాత వెంకటపతి ఆటో యూనియన్ నాయకులు గంగయ్య తో పాటు వివిధ యూనియన్ల నుండి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

## నిమోనియా పట్ల జాగ్రత్త వహించండి

**వైద్య అధికారి వినయ్ కుమార్**



**బద్వేల్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** నిమోనియా పట్ల జాగ్రత్త వహించాలని తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో గురువారం సి బోయినపల్లి, ఈ బోయినపల్లిలో లార్వా, ఫీవర్, ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజలకు వ్యాధులపై శుభ్రతపై అవగాహన కల్పించారు. రోడ్లపై నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, వర్షాలు పడి, వాతావరణం మారిందన్నారు. మంచు పడుతున్నందున జలుబు, దగ్గు ఉందన్నారు. కాచి వడగట్టిన నీటిని తాగాలన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో లార్వా ఉన్న నీటిని తొలగించి తొట్లను శుభ్రపరచుకోవాలన్నారు. దోమలను నివారించాలంటే, రాత్రి వేళలో వేపాకు పొగ వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. మండలంలో తడి ప్రదేశాలలో అబౌట్ బ్లీచింగ్ చల్లిస్తున్నామన్నారు. నిల్వ ఉన్న మురికి నీటిలో ఆయిల్ బాల్స్ వేయిస్తున్నామన్నారు. సిబ్బంది చేత మండలంలో సర్వే చేస్తూ అవసరం ఉన్న చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు పోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు చేస్తున్నామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శిరీష, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సూపర్వైజర్ వెంకటమ్మ, ఏఎన్ఎంలు లక్ష్మీనారాయణమ్మ, నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కలను సహకారం చేసుకున్న గిత్తల ప్రసాద్.



**శిరివెళ్ల నవంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో గల ఎస్సీ కాలనీలో గిత్తల ప్రసాద్ అను యువకుడు సొంతింటి కలను సాకారం చేసుకున్నట్లు ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప తెలియజేశారు. టిడిపి యువనేత ఎస్సీ కాలనీ బూతు కన్వీనర్ గిత్తల రాజు ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ శిరివెళ్ల మండల టిడిపి అధ్యక్షులు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప గృహ నిర్మాణ శాఖ ఏ ఈ యోగి ఆదిత్యనాథ్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రముఖుల చేతుల మీదుగా నూతన గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ధనవంతులు అయినా పేదవాడు అయినా సొంతింటి కలలు సహకారం చేసుకునేందుకు ఎంతగానో కలలు కంటారని ఆ కలలను నిజం చేసుకునేందుకు కృషి పట్టుదలతో సాధించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మరియు బిసి ఫీదా హుస్సేన్, తెలుగు లింగమయ్య ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మండల మరియు గ్రామ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకరనోత్సవం



**ఆళ్లగడ్డ నవంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆళ్లగడ్డ నియోజకవర్గ మండల మరియు గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి హాజరు కావడం జరిగింది.ముందుగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఎన్టీ రామారావు భూమా శోభనాగిరెడ్డి దంపతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఢిల్లీలో జరిగిన బాంబు బ్లాస్ట్లో చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని ఒక్క నిమిషం పాటు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి టిడిపి కార్యకర్తలు అందరు మౌనం పాటించడం జరిగింది. ఆళ్లగడ్డ తాలూకా లో కొంతమంది వైసిపి నాయకులు ఉన్నారు మేము ఊర్లో లేని సమయంలో కనుక్కొని మరి మీడియా మిత్రులను పిలిపించుకొని అనవసరమైన వాక్యాలు మాట్లాడుతున్నారు, అనవసరమైన ప్రెస్ మీట్ లు పెట్టడం మానుకోండి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏమైనా చేయండి అంటూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఆళ్లగడ్డ తాలూకాలో నేను మాట ఇచ్చిన ప్రకారం 5000 ఉద్యోగాలు ఇప్పిస్తానని తెలపడం జరిగింది ఇప్పటికే చాలామందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, సోలార్ ప్లాంట్ కూడా ఆళ్లగడ్డ ప్రజల కోసం తీసుకొని వచ్చామని ఇంకా ఎన్నో కంపెనీలు ఆళ్లగడ్డకు తీసుకొని వస్తామని నిరుద్యోగ యువతీ యువకులకు, జాబ్ లు వచ్చే లాగా చూసుకుంటామని,అలాగే కార్యకర్తలపై పెట్టిన కేసులు అన్ని తీసివేసేలాగా చూసుకుంటా మని కార్యకర్తలకు అండగా భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఉంటుందని, కార్యక్రమానికి హాజరైన కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రమాణ స్వీకారం చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## బి.సి. సెల్ మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీను గారిని సన్మానించిన టీడీపీ నాయకులు



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి ౹ నవంబర్ 13** చింతకొమ్మదిన్నె మండలంలో ఈ రోజు ఐటీడీపీ టీం ఆధ్వర్యంలో బి.సి. సెల్ మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీను గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. బీ.సీ. వర్గాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు తగిన కృషి చేయాలని, అలాగే బీ.సీల అభివృద్ధి కోసం మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీను గారు తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. మండలంలోని బీ.సీ.లకు ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి గారి దృష్టికి మరియు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని టీడీపీ నాయకులు కోరారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన నందవరం విద్యార్థులు



**నందవరం నవంబర్ 13(ప్రజా జ్యోతి ):** ఇటీవల కర్నూల్ లోని అవుట్ డోర్ స్టేడియం లో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.ఎస్ .రామకృష్ణంరాజు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఉమాపతి, అబ్దుల్ లతీఫ్ తెలిపారు.800 మిటర్స్ పరుగు పందెం లో కవిత మొదటి స్థానం, హై జంప్ లో ఓంకార్ మొదటి స్థానం,లాంగ్ జంప్ లో చందు రెండవ స్థానం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బసవరాజు,శేఖరప్ప,ఎల్లప్ప, నరసన్న ,ఉమాదేవి , ప్రమీల,రాజశేఖర్ ,రాఘవేంద్ర, రాజేష్, సుందర సీ. సాగర్, హనుమంతరావు, విజయలక్ష్మి, వాసవాణి పరిమళ, కోటేశ్వరాచారి, ధర్మన్న ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం



**ఏమ్మిగనూరు నవంబర్ 13(ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలో కొన్ని కళ్యాణ మండపంలో పార్టీ నే ప్రాణంగా, ఊపిరిగా భావిస్తూ తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతిక అన్న ఎన్టీఆర్ గారి 'సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు'లి నినాదంతో బడుగు, బలహీన వర్గాల అజెండా గా తెలుగుదేశం పార్టీ నీ ఏర్పాటు చేసి, అధికారము లోకి వచ్చి అనేక విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు.దానిని కొనసాగిస్తూ మన విజనరీ లీడర్, నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగువారిని అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థాయిలో ఉండేలా మరియు రాష్ట్రం లో అనేక పరిశ్రమలు తెచ్చి మంచి జీవిత ప్రమాణాలు నెలకొల్పి మంచి భవిష్యత్తు ఉండేలా నిరంతరం కష్టపడుతూనే ఉన్నారు.అదే విధంగా ఇపుడు మన యువగళం అదినేత నారా లోకేష్ కూడా పార్టీని, ప్రభుత్వాన్ని సమాంతరంగా , యువతకు భరోసా ఉండేలా తన ప్రయత్నాలు చేస్తున్న సమయం లో నా వంతుగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ నిరంతరం అండగా ఉంటూ వస్తూ. మీ అందరి ఆశీర్వాదాలు, అభిమానం ఇలాగే ఉండాలనీ కోరుకుంటూ గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలం మరియు పట్టణ క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ, వార్డు, మండల కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారా కార్యక్రమం ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి.మొదట టీడీపీ జెండాను ఆవిష్కరించి, స్వర్గీయ ఎన్టీఆర్ %ఓ% బి వి మోహన్ రెడ్డి గారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మూడు మండలాల మరియు పట్టణ నూతన క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ, వార్డు, మండల కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారాం నిర్వహించి, పార్టీ సీనియర్ నాయకులు చేత నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సన్మానించి, కేకు కట్ చేసిన ఎమ్మెల్యే బివి.అలాగే, పార్టీ కోసం పనిచేసిన ఎమ్మిగనూరు మండల సెక్రటరీ చెన్నారెడ్డి మరియు పట్టణ యూనిట్ కన్వీనర్ బి రామాంజనేయులు మృతికి నివాళులు అర్పించి, 2 ని.లు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు మహేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సిబ్బంది అవినీతికి పాల్పడితే విధులనుండి తొలగిస్తాం..

**రుద్రవరం నవంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** . వెలుగు పీడీ శ్రీధర్ రెడ్డి వెలుగు సిబ్బంది అవినీతికి పాల్పడితే విధుల నుండి తొలగిస్తామని వెలుగు పీడి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం రుద్రవరంలోని వెలుగు కార్యాలయంలో చాగలమర్రి, ఆళ్లగడ్డ, రుద్రవరం, సిరివెళ్ల మండలాలకు చెందిన వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పొదుపు గ్రూపు సభ్యులకు ఫేస్ యాప్ విధానాన్ని అమలు పరుస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా ప్రతి సభ్యురాలు ఏ గ్రూపులో ఉన్నది తెలుస్తుందన్నారు. అలాగే సమావేశాలు నిర్వహించి ఆ సభ్యురాలకు ఏ విధంగా లోను ఇచ్చేందుకు నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. అలాగే వెలుగు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. వెలుగు సిబ్బంది ఎక్కడైనా అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తే అటువంటి వారిపై కేసులో నమోదు చేసి విధులనుండి తొలగిస్తామన్నారు. వివో ఏలు పొదుపు గ్రూపు సభ్యుల నుండి బ్యాంకు నుండి రుణాలు ఇప్పించే సమయంలో వారి వద్ద నుండి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తే వెంటనే వారిని తొలగిస్తామన్నారు. రుద్రవరం వెలుగు కార్యాలయంలో నాలుగు రకాల పథకాలకు సంబంధించిన రూ 80 లక్షలు అవినీతి జరిగినట్లు ఆరోపణలు రావడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొదుపు మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు చేపల పెంపకం అరకు కాపీ, స్నేక్ నెట్స్ వీటి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వము సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీనిధి



ఏజీఎం నాగప్రసాద్, డిపిఎం ఐబి నాయక్, డేటా ఆపరేటర్ గోపాల్, ఏపిఎం వసంతకుమారి, ఆయా మండలాల ఏపీఎం, సీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుంది





- పార్టీ బలోపేతం కోసం ప్రతీ స్థాయిలో సమష్టిగా పనిచేయాలి
- ప్రతీ కార్యకర్త ప్రజలకు చేరువగా ఉండి
- ప్రభుత్వ పథకాలను ప్రతీ కుటుంబానికి చేరువ వేయాలి
- ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి కూన రవికుమార్
- ఆముదాలవలసలో తెలుగుదేశం పార్టీ మండల యూనిట్ క్లస్టర్ గ్రామ , బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేస్తే ఏదో ఒక రోజు గుర్తింపు లభిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో మండల, యూనిట్, క్లస్టర్, గ్రామ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ నుండి మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగ జగదీశ్వర రావు ప్రత్యేక పరిశీలకులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి స్థాయిలో సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజలకు చేరువగా ఉండి, ప్రభుత్వ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని సూచించారు. ప్రజల సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆయన కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా చైర్మెన్ శివాల సూర్యం, ఆనెపు రామకృష్ణ, మొదలవలస రమేష్ ,మాజీ మున్సిపల్ చైర్మెన్ తమ్మినేని గీత , సనపల ఢిల్లీశ్వర రావు , నూకరాజు , రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి పొందూరు మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,మండల నాయకులు, యూనిట్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి వ్యాపారులపై కఠిన చర్యలు:

జిల్లా ఎస్పీ,ఉమామహేశ్వర్

**బాపట్ల నవంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**జిల్లా పరిధిలో నేరాలను అరికట్టేందుకు ప్రతి పోలీస్ అధికారి బేసిక్ పోలీసింగ్ పద్ధతిని అనుసరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశించారు. గురువారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరిగిన నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.గంజాయి విక్రయాలు, రవాణాపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. గతంలో గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై నిరంతర నిఘా ఉంచాలని, డ్రోన్ల ద్వారా నిర్మానుష్య ప్రాంతాలను పర్యవేక్షించాలని తెలిపారు. రౌడీ షీటర్ల కదలికలను గమనించి అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేయాలని చెప్పారు.మహిళా, బాలలపై నేరాల దర్యాప్తు వేగవంతం చేయాలని, శక్తి బృందాల ద్వారా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు హెల్మెట్ వినియోగంపై ప్రచారం చేపట్టాలని సూచించారు.పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రేషన్ అక్రమ రవాణా, పేకాట, బహిరంగ మద్యం సేవ వంటి చట్టవ్యతిరేక చర్యలను పూర్తిగా అరికట్టాలని చెప్పారు.సమావేశంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎండి. మొయిన్, రేపల్లె డీఎస్పీ ఎ. శ్రీనివాసరావు, సిసిఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, డిసిఆర్బీ డీఎస్పీ పి. బాలమురళీకృష్ణ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.





## నందవరం మండల కన్వీనర్ గా మచాపురం ఖాసీం వలి ప్రమాణ స్వీకారం



**ఎమ్మిగనూరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి ):**పట్టణం లో స్థానిక కుర్ని కళ్యాణ మండపం నందు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నందవరం మండల అధ్యక్షులు గా మాచాపురం కాసింవలి మరియు మండల కమిటీ,క్లస్టర్, యూనిట్,బూత్,గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన నందవరం టిడిపి మండల అధ్యక్షులు కాసింవలి మాట్లాడుతూ నాపై నమ్మకం నుంచి నన్ను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే బీవీ కి కృతజ్ఞతలు తెలిపారు. నాకు అప్పచెప్పిన బాధ్యతను అహర్నిశలు కష్టపడి,ప్రతి గ్రామంలో తెదేపా సభ్యులతో కలిసి ప్రజల్లోకి పార్టీ ఆశయాలను తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సహకార చైర్మన్ ధర్మపురం గోపాల్,డాక్టర్ ఈరన్న, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హార్వి దావీదు,ముగతి భార్గవ్ యాదవ్, చిన్న రాముడు, నది కైరవడి కురువ వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గొంటువారిపల్లె లో అంగన్వాడీ కేంద్రం పూర్తయ్యేదెప్పుడు



**బద్వేల్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం గొంటువారిపల్లెలో నూతన అంగన్వాడీ భవనం పూర్తి స్థాయికొచ్చి 2 సంవత్సరాలుగా నిలిచిపోయింది. గొంటువారిపల్లె గ్రామం ఏర్పడినప్పడి నుండి ఇప్పటివరకు పిల్లలకు గ్రామములో అంగన్వాడీ భవనం నిర్మించలేదు. పిల్లలు ఇప్పటికీ అద్దె భవనాల్లోనే చదువును అభ్యసిస్తున్నారు. పిల్లలకు ఆ అద్దె భవనంలో కనీస వసతులు కూడా ఉండవు ఈ సమస్యపై రెండు నెలల క్రితం గ్రామస్థులు కడప గ్రీవెన్సులో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు అధికారులు స్పందిస్తూ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి త్వరలో పూర్తి చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి అర్జీ దారులనుంచి సంతకాలు,ఫోటోలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించి చేతులు దులుపుకొన్నారు. పిల్లలకు ఈ నూతన అంగన్వాడీ భవనం ఎప్పటికి పూర్తవుతుందో అని స్థానికులు,తల్లిదండ్రులు చింతిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి త్వరగా భవనాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు.

## ఈనెల 17నుంచి 26 వరకు పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు

**నవంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి 26వ తేదీ వరకు పాఠశాలల్లో మరో విడత ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించాలని ఆ శాఖ డైరక్టర్ శివప్రసాద్ బుధవారం కలెక్టర్లకు లేఖ రాశారు. రాష్ట్రంలో సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు తర్వాత నాలుగేళ్లుగా మారు మూల ప్రాంతాల్లోనూ ఆధార్ సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆధార్ జారీ సంస్థ గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో 15.46 లక్షల మంది పిల్లలు తమ ఆధార్ బయోమెట్రిక్ ఆప్డేట్ చేసుకోవాల్సి ఉంది.

## విద్యార్థుల భద్రత దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి డీఈఓ



**తాళ్లపూడి, నవంబర్ 13, ప్రజాజ్యోతి న్యూస్** ఇటీవల కాలంలో విద్యార్థులపై జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఇకపై ప్రభుత్వ పాఠశాలలలో పలు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి కే.వాసుదేవరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం స్కూలు ప్రారంభమైన దగ్గర నుండి సాయంత్రం వరకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా స్కూల్ సమయంలో విద్యార్థులను బయటకి పంపించాలి అంటే తల్లిదండ్రులు అనుమతి తప్పనిసరిగా ఉండాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కాక మరెవరైనా ఇతరులు వస్తే బయటకు పంపించవద్దని మండల విద్యాశాఖ అధికారులకు ప్రధానోపాధ్యాయులకు తెలియ జేశామన్నారు. ఏ కారణం చేతనైనా విద్యార్థులకు అస్వస్థత గాని జ్వరం, వాంతుల బారిన పడితే తల్లిదండ్రులు అందుబాటులో లేని సమక్షంలో వైద్యం నిమిత్తం స్కూల్ ఉపాధ్యాయులే బాధ్యత తీసుకుని ఆసుపత్రికి తరలిస్తారని తెలియజేశారు

## పిడికిటి లక్ష్మయ్యకు బాపట్ల మున్సిపాలిటీలో ఘన వీడ్కోలు



**బాపట్ల నవంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పురపాలక సంఘంలో మేనేజర్గా విధులు నిర్వహిస్తూ, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్లో సెక్రటరీగా పదోన్నతి పొంది కొత్త బాధ్యతలు స్వీకరించనున్న పిడికిటి లక్ష్మయ్యకు పురపాలక సంఘం తరపున ఘన సన్మానం నిర్వహించారు.కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, లక్ష్మయ్య బాపట్ల మున్సిపాలిటీలో పనిచేసిన కాలంలో అభివృద్ధి కార్యక్రమాలను క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లారు. ప్రజా సేవలో ఆయన చూపిన నిబద్ధత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు.తన కొత్త బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ఆయనకు పూలమాలతో ఘన సన్మానం చేసి, ఆరోగ్యం, ఆనందం కలిగిన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

# నూతన నాయకులతోఅనంతగిరి మండల తెలుగుదేశం పార్టీకి నూతన ఉత్తేజం.

**అనంతగిరి మండలం. నవంబర్ 13. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అనంతగిరిమండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు. నూతన ఉత్తేజముతో మండల కేంద్రమైన అనంతగిరిలో గురువారం నాడు బాణ సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు కూటమిప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలంగడిచిన అనంతగిరి తెలుగుదేశం పార్టీమండల కమిటీ ఏర్పాటు కాక కొద్ది రోజులు పార్టీ శ్రేణులు నిరాశతో ఉండేవారు అయితే ఎటుకెళ్ళకు పార్టీ అధిష్టానం నుండి పార్టీ నాయకులకుఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు అందడంతో బుధవారం నాడు అనంతగిరి మండల కేంద్రంలో ఎన్నికలు నిర్వహించి మండల కమిటీ ఏర్పాటు చేసి పార్టీ అధ్యక్ష.ప్రధాన కార్యదర్శి. ఉపాధ్యక్షుడు పదవులతోపాటు ఇతర పదవులను కూడా పార్టీపరిశీలుకులు శివరామకృష్ణ. పార్టీ ఇంచార్జ్ దొర ప్రకటించారు. అనంతరం అరకు నియోజకవర్గ కేంద్రంలో గురువారం నాడు ఎన్నికైన నాయకులు చేత ఇన్చార్జి దొర ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మండల కేంద్రమైన అనంతగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి నరేంద్ర. పార్టీ వైస్ ప్రెసిడెంట్ భీమరాజు లు కార్యకర్తలను. నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీలో నూతన నాయకులతో నూతన ఉత్తేజం ఏర్పడిందని పార్టీ అధిష్టానం నాయకులు ఎంతో నమ్మకముతో పదవి బాధ్యతలు అప్పగించారని బాధ్యతలను క్రమశిక్షణతో స్వీకరించి మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయడం జరుగుతుం దనినాయకులు స్పష్టం చేశారు ఇకనుండి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపరెపలాడే విధంగా పనిచేస్తూ ముందుకెళ్లడం జరుగుతుందని అదేవిధంగా మండల కమిటీ గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని సమస్యలు పరిష్కరించే దిశగా స్థానిక అధికారులతో మాట్లాడడం జరుగుతుందని వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాలలో అభివృద్ధి శూన్యమని కూటమి ప్రభుత్వంఏర్పడ్డాక అభివృద్ధి కార్యక్రమాలు చక చక జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కార్యకర్తలు నాయకులు కలిసి కష్టపడి పనిచేసి పంచాయతీలను కైవసం చేసుకుని



అధిష్టానానికి గిఫ్టుగా ఇవ్వాలని ప్రధాన కార్యదర్శి నరేంద్ర కార్యకర్తలకు సూచించారు. మండలంలో తెలుగుదేశం పార్టీ చాలా బలంగా ఉందనిఅదేబలంగా పరుగులు పెడుతుందని ఇందుకుగాను కార్యకర్తలు నూతన ఉత్తేజముతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులుశంకర్రావు. భీమన్న. బాబి. లక్ష్మణ. గంగన్న. వెంకట్రావు. ఆనందరావు. దయానిధి. నానాజీ. శ్యామ్. రమేష్. రంజిత. మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కేబుల్ వైర్లు దొంగిలించిన కేసులో ముద్దాయిల అరెస్ట్

**నవంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మురారి చింతల అలాగే అంబకపల్లి గ్రామ పొలాల్లో రైతుల పొలాల్లో కేబుల్ వైర్ ను కత్తిరించి మరియు షెడ్డు పగలకొట్టి అనులోని కేబుల్ వైర్ ను దొంలించిన కేసుల్లో ముద్దాయిల అరెస్ట్.ముద్దాయిల వివరాలు:- 1. బుడగ జంగం మోతి జమ్మయ్య, వయస్సు: 21సం.. తండ్రి: జంగం మోతి నాగరాజు, కులం ఎస్సీ-బుడగ జంగం, వృత్తి అల్యూమినియం- స్టీల్ పాత్రలు అమ్మడం/కూలీ, దండుగడ్డ కాలనీ, కొత్తకోట గ్రామము మండలము, మహబూబ్ నగర్, ప్రస్తుతం ఇ.నం: 10-85, దొరసానిపల్లి గ్రామము, ప్రొద్దుటూరు మండలము కడప జిల్లా. 2. బుడగ జంగం మోతి నాగరాజు, వయస్సు: 50సం., తండ్రి: మోతి దస్తగిరి, కులం: ఎస్సీ -బుడగ జంగం, వృత్తి: కూలీ, దండుగడ్డ కాలనీ, కొత్తకోట గ్రామము మండలము, మహబూబ్ నగర్, ప్రస్తుతం ఇ. నం.10-87. దొరసానిపల్లి గ్రామము, ప్రొద్దుటూరు మండలము, కడప జిల్లా అరెస్టు వివరాలు:- ఈ దినం అనగా 13.11.2025 వ తేది మధ్యాహ్నం 01.30 గంటలకు, లింగాల మండలం, అంటకపల్లి గ్రామము సమీపంలో వైయస్సార్ విగ్రహం వద్ద గల మురారిచింతల క్రాస్ రోడ్, పులివెందుల ముదిగుబ్బ మెయిన్ రోడ్డు వద్ద ముద్దాయిలను లింగాల సబ్ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్( పిఎస్ఐ -75) అరెస్టు చేయడమైనది. కేసు వివరాలు:- మురారిచింతల, కొమన్నూతల గ్రామ పొలాలలో 02.092025, 16, 10,2025 తేదీలలో దొంగతనం చేసిన కేబుల్ వైరు లో మిగిలిన వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు కేబుల్ వైర్ లను కత్తిరించుకొని లింగాల పోలీస్ స్టేషన్ క్రై.నం.143/2025 యు/ఎస్ 331 (4), 305 303 (2) బి ఎన్ ఎస్ 2 లింగాల పిఎస్ క్రై.నం 127/2025 యు/ఎస్ 303(2) బి.ఎన్.ఎస్ ( కేబుల్ వైర్ తెఫ్ట్ ) .1 . నేపథ్యం:-



పై ఇరువురు ముద్దాయిలు ప్రస్తుతం ఇ.నం: 10-87, దొరసానిపల్లి గ్రామము, ప్రొద్దుటూరు మండలము, కడప జిల్లా. ఏ -1 స్టీల్ మరియు అల్యూమినియం సామాను నా యొక్క ఆటోలో వేసుకొని వేంపల్లి, వేముల, పులివెందుల, తొండూరు, సింహాద్రిపురం, లింగాల మండలాలలో తిరుగుతూ వ్యాపారం చేస్తూ, రెండు మూడు రోజులు వరకు పై మండలాలలో ఉంటూ జీవనం చేయుచు, తన తల్లిదండ్రులకు నలుగురము మగ, ఇద్దరు ఆడ సంతానము. అ-పెద్దవాడిని. నాకు ఇంకా వివాహము ఏ -1 పెద్దవాడు ఇంకా కాలేదు. ముద్దాయి ఏ -1 మద్యము సేవించడం, జూదము వంటి వ్యసనాలకు భానిస కావడం వలన నా వ్యాపారము నందు వచ్చే డబ్బు నా జల్సాలకు సరిపడక పోవడం వలన డబ్బులతో ఇబ్బంది పడుచచూ ఉండి, తను చేసే వ్యాపారముతో పాటు, పాత సామాను అమ్ముకుంటూ కూడా ఉండేవాడిని. అదే విదంగా ఒక సారి పనికిరాకుండా పడేసిన పాత వైర్లు ఏరుకొని కాల్చి కాపర్ వైర్ ను వేరుచేసి, దాన్ని మా గ్రామంలోకి వచ్చే గుజిరి ఆటో వారికి అమ్మగా సుమారుగా కేజీ కి 500 రూపాయలు వచ్చినవి. ఆ విధంగా సులభముగా డబ్బులు సంపాదించవచ్చు అని రైతుల పొలాలలోని బోర్ల వద్ద నుండి స్టార్టర్ వరకు వుండే కేబుల్ వైర్లు కత్తిరించుకోని వాటిని కాల్చి అమ్మడం వలన సులభము గా డబ్బులు సంపాదించవచ్చు అని నేను కేబుల్ వైర్ దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని ఈ దొంగతనాలకు నాకు సహాయపడమని, ఆ రాగి వైర్ ను అమ్మడం వల్ల వచ్చే డబ్బులను ఇద్దరమూ పంచుకుందాము అని మా తన తండ్రి అయిన జంగం మోతి నాగరాజు ఏ -2 తో చెప్పగా దానికి అతను కూడా ఒప్పుకుని కేబుల్ వైర్ దొంగతనాలకు పాల్పడినారని పులివెందుల డిఎస్పి వెల్లడించారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**గుంతకల్లు నవంబర్ 13 (ప్రజా జ్యోతి):**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని వైయస్సార్ విద్యార్థి భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశి యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంశీ యాదవ్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి నారాయణ కార్పొరేట్ కళాశాల ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కుతూ ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను పట్టించుకో కుండా కళాశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:50 వరకు కాలేజ్ నడపాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన ప్పటికీ గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి నారాయణ కాలేజీ మాత్రం ఉదయం 7:30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కళాశాలను నడుపుతా ఉన్నారు ఇందు వలన కాలేజీలో చదువుతున్న టువంటి విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనై విద్యార్థి సంఘాలను ఆశ్రయిస్తున్నటు వంటి పరిస్థితి గుంతకల్లు పట్టణంలో ఉంది నారాయణ కాలేజ్ పై చర్యలు తీసుకోవాల ని వైఎస్సార్ విద్యార్థి విభాగం గా ధర్నా చేయడం జరిగింది. రాష్ట్రంలో చూస్తా ఉన్నాం కార్పొరేట్ శక్తిలు విద్యార్థుల నుంచి వేళ్ళకు వేల రూపాయ లు వసూలు చేస్తూ ఏ మాత్రం ప్రభుత్వ నిబంధనలు పాటిం చుకోకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు రాష్ట్రంలో ఇప్పటికే అనేకచోట్ల కార్పొరేట్ కాలేజీల్లో చదువు తున్నటువంటి విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నటువంటి పరిస్థితి రోజురోజుకు పెరుగుతుంది.ఈ ఆత్మహత్యలకు కార్పొరేట్ యాజమాన్యం విద్యార్థుల పైన చేస్తున్నటువంటి విద్యా ఒత్తిడి పైనే పూర్తి ప్రభావం చూపిస్తున్న టువంటి పరిస్థితి రాష్ట్రంలో ఎంత మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నప్పటికీ కార్పొరేట్ విద్యాసంస్థలు మాత్రం పేద మధ్య తరగతి విద్యార్థుల శవాలమీద చిల్లర ఏరుకునే వ్యాపారం చేస్తా ఉన్నారు. విద్యార్థులతో అధిక ఫీజులు వసూలు చేస్తూ అదేవిధంగా కళాశాల యాజమాన్యమే అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు అమ్ముతూ విద్యార్థుల నుంచి వేళ్ళకు వేల రూపాయలు వసులు చేస్తున్నటువంటి పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వం మాత్రం ఇలాంటి కళాశాలల పైన



చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్టుగా వెళ్ళిపో తున్నటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో దాపరించింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు స్పందిం చి ప్రభుత్వానిబంధనల ప్రకారం సమయం పాటించని కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వైయస్సార్ విద్యార్థి విభాగంగా మేము డిమాండ్ చేస్తా ఉన్నాం లేని పక్షంలో రాబోవు రోజుల్లో అన్ని విద్యార్థి సంఘాలను కలుపు కొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు కూడా దిగుతామని మీకు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు మండల ఉపాధ్యక్షుడు గణేష్ నాయకులు శివ,అజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో కలిసి పని చేద్దాం

నియోజకవర్గ ఇన్చార్జ్ - చమర్తి జగన్ మోహన్ రాజు

తెదేపా మండల స్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశం

**వీరబల్లి నవంబర్ 13 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నందున ప్రజల మద్దతు ఉంటుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.గురువారం నాడు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు,కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాల్సిన



బాధ్యత టిడిపి నాయకులు కార్యకర్తలపై ఉందని ఆయన గుర్తు చేశారు.పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు సుమచిత స్థానం ఉంటుందని ఆయన భరోసాని చ్చారు. ఈ




కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జ్ లు, యూనిట్ ఇన్చార్జ్ లు,గ్రామ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, నీటి సంఘం చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణలో మీడియా పాత్రపై వ్యాసరచన పోటీలు




**గుంతకల్లు నవంబర్ 13 (ప్రజా జ్యోతి):** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కమిటీ జిల్లా నాయకుల ఆదేశాల మెరకు గురువారం (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో "రాజ్యాంగ పరిరక్షణలో మీడియా పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు గుంతకల్లు ఎస్.కె.పి డిగ్రీ కళాశాలలో నిర్వహించా రు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య పర్యవేక్షణలో ఈ పోటీలు విజయవంతంగా జరిగాయి.కళాశాల విద్యార్థు లు పాల్గొని తమ ఆలోచన లను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఎస్.కె.పి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య, కళాశాల అధ్యాపకు లు గోపి నాయక్, జమీల బేబి, ఏపీయూడబ్ల్యూజే నియోజ కవర్గ అధ్యక్షులు జి.ఎం. రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి బి. వెంకటరాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువల పరిరక్షణలో మీడియా కీలకంగా వహిస్తుం దని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో మీడియా నిష్పక్షపాత పాత్ర అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు సమాజంలోని వాస్తవాలను విశ్లేషించి,సత్యనిష్ఠతో రచన లు రాయాలని సూచించారు. విజేతలకు ఈ నెల 16వ తేదీన జరగనున్న జాతీయ పత్రికా దినోత్సవ కార్యక్రమంలో ఏపీయూ డబ్ల్యూజే ఆధ్వర్యం లో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవి శంకర్ శర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ,కళాశాల అధ్యాప కులు వనజమ్మ,అరుణ జ్యోతి, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధు లు కురుబహరి,గుడిసె చిన్న, రఘునాథ్ రెడ్డి, విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా మాధవరెడ్డి ప్రమాణ స్వీకారం



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 13** చింతకొమ్మదిన్నె మండలంలోని శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో నేడు నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా సోముల మాధవ రెడ్డి గారి ప్రమాణ స్వీకార మహెూత్సవం ఘనంగా జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం టీడీపీ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహా రెడ్డి గారు, కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి గారు హాజరుకానున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభ మవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా చింతకొమ్మదిన్నె మండలం మరియు కార్పొరేషన్ పరిధిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆహ్వానించారు. అదేవిధంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని నాగిరెడ్డిపల్లె సొసైటీ చైర్మన్ గంధం మోహన్ బాబు తెలిపారు.

## 9వ వార్డ్ ఆంజనేయ నగర్ లో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి



**బద్వేల్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 9,వ వార్డు ఆంజనేయ నగర్ కొలిమి వీధి సందులో డ్రైనేజీ కాలువలు లేక అనేక సంవత్సరాలుగా కొద్దిపాటి వర్షం పడిన రోడ్డుపై మురికి నీరు స్తంభించడంతో రాత్రి సమయంలో దుర్వాసనతో దోమల వ్యాప్తితో అనేక రకాల విష జ్వరాలకు గురికావలసిన పరిస్థితి అక్కడ నెలకొంది. కాలనీవాసులు గత ప్రభుత్వంలో అనేక దపాలుగా నాయకులను అధికాలను కలిసి డ్రైనేజీ,సిసి రోడ్ల కాలువలు నిర్మాణం చేపట్టాలని విన్నవించిన వినతి పత్రాలు సమర్పించిన కూడా ఆంజనేయ నగర్లో డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేయకపోవడంతో గత ప్రభుత్వం పట్ల కాలనీలోని పలువురు ప్రజలు అసంతృప్తికి గురవుతున్నారు, గురువారం ఆంజనేయ నగర్ కొలిమి వీధికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తులసి వెంకట శివ నారాయణ, దర్శి సుబ్బరాజా, దర్శి వెంకటసుబ్బయ్య, మెంటా ప్రవీణ్ కుమార్, సముద్రాల సుబ్బారావు,కుందేళ్ళ సుబ్బారాయుడు తో పాటు పలువురు కాలనీ లోని ప్రజలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డిని కలిసి వార్డులో మురికి కాలవలు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని వారికి అందజేస్తూ వార్డులో సమస్యలను తెలియజేశారు, తక్షణమే స్పందించిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆంజనేయ నగర్ 9,వ వార్డు కొలిమి విధి సందులో త్వరలోనే డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్డును కూడా త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా తాము చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి ను కలిసినమాజీ ఎంపీపీ సలహాదారుడు ఎంబాయ్ రామాంజనేయులు యాదవ్



**ప్రజా జ్యోతి తుగ్గలి** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ను గురువారం రాత్రి విజయవాడలోనే తాడేపల్లి లో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారుడు, వైఎస్ఆర్సిపి రైతు విభాగపు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబాయ్ రామాంజనేయులు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ను కలిసి నియోజవర్గంలో పార్టీ పరిస్థితిని వివరించడం జరిగిందన్నారు. తమకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మా అండగా ఉన్నారని, ఏ సమస్య వచ్చినా ఆ సమస్యలను శ్రీదేవమ్మ పరిష్కరిస్తున్నారని తెలియజేశానన్నారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండండి, మీకు ఏ సమస్య వచ్చినా పార్టీ అండగా ఉంటుందని తమకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ధైర్యం చెప్పారని ఆయన తెలిపారు. అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కార్యకర్తకు, నాయకులకు న్యాయం జరుగుతాదని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# దేవస్థానం.. యాత్రా స్థలం. ఆధ్యాత్మిక నిలయం. సనాతన ధర్మం.

**అసలు దేవస్థానం అంటే ఏమిటి**

**నవంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** దేయాలయాలు కొందరి దృష్టిలో కేవలం 'పర్యాటక కేంద్రాలుగా' మాత్రమే మారిపోతున్నాయి.? దేవాలయాలకు దైవ దర్శనం కోసం వెళ్ళాలి తప్ప, అక్కడ సెల్ఫీల కోసం ఎగబడ్డమేంటి.? 'రీల్స్' పేరుతో, పబ్లిసిటీ స్టంట్లు చేయడమేంటి.? ఎప్పుడైతే, దేవాలయాల చుట్టూ, 'ఆధ్మాత్మిక పర్యాటకం' అనే ఆలోచన ప్రభుత్వాలు చేయడం మొదలు పెట్టాయో, ఆ తర్వాతే పైన పేర్కొన్న 'దరిద్రాలన్నీ' ఎక్కువైపోయాయి. స్టార్ హొటళ్ళను తలపించేలా, 'విశ్రాంతి గదులు.. సూట్ రూమ్స్..' ఏర్పాటు చేయడం ద్వారా, 'పర్యాటకాన్ని' ప్రోత్సహిస్తున్నారు తప్ప, భక్తుల మనోభావాలకు విలువ లేకుండా పోతోంది. ఈ క్రమంలో భక్తులు సైతం, ఆయా 'సౌకర్యాల' పట్ల సహజంగానే ఆకర్షితులవుతారు. 'సౌకర్యాలు సరిగ్గా వుంటేనే, దైవ దర్శనం' అనే స్థాయికి దిగజారిపోయింది పరిస్థితి. సనాతన హిందూ ధర్మం..అసలు హిందూ ధర్మం ఏంటి.? సనాతన ధర్మం తాలూకు ప్రాముఖ్యత ఏంటి.? ఇవన్నీ అసలు చర్చనీయాంశాలు కాకుండా పోతున్నాయి. సరిగ్గా, ఈ పరిస్థితుల్లోనే జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ'కు నడుం బిగించారు. లడ్డూ అంటే స్వీట్ కాదనీ, దేవాలయం అంటే.. కేవలం పర్యాటక కేంద్రం కాదని నినదించారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఆవశ్యకత గురించి ఎలుగెత్తి చాటారు జనసేనాని పవన్ కళ్యాణ్. ఇప్పుడీ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. వైసీపీ హయాంలో తిరుమలపై అప్పటి పాలకుల నిర్లక్ష్యం, వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయడం.. వంటి అంశాలపై ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇంకోసారి చర్చ జరుగుతోంది. ఇంగ్లీషు, తెలుగు సహా వివిధ భాషల్లో, దేవాలయాల సంరక్షణ.. సనాతన దర్మ పరిరక్షణ.. తిరుమల పవిత్రత.. ఇలా పలు అంశాలపై జనసేన పార్టీ, ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వరుస ట్వీట్లేస్తున్నారు.

**ఆ ట్వీట్ల సారాంశం యధాతథంగా**

ప్రపంచ హిందూ సమాజానికి తిరుమల తిరుపతి దేవస్థానం కేవలం ఒక యాత్రా స్థలం మాత్రమే కాదుబీ అది ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక నిలయం. తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, హిందువుల భావోద్వేగాల ప్రతీక. దాన్ని ప్రసాదంగా కుటుంబ సభ్యులు, స్నేహితులందరితో పంచుకుంటాము, ఎందుకంటే అది మన విశ్వాసం, ఆధ్యాత్మిక భక్తికి ప్రతీక. సగటున ప్రతి సంవత్సరం సుమారు 2.5 కోట్లు భక్తులు తిరుమలకి విచ్చేస్తారు. ఇలాంటి సమయంలో సనాతన ధర్మాన్ని, దాని సంప్రదాయాలను అవహేళన చేయడం లేదా అవమానించడం కేవలం బాధ కలిగించే విషయం మాత్రమే కాదు, అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది భక్తుల విశ్వాసాన్ని, భక్తి భావాలను దెబ్బతీస్తుంది. సెక్యులరిజం ఎల్లప్పుడూ రెండు వైపులా ఉండాలి. మన మత విశ్వాసాల రక్షణ, గౌరవం విషయంలో ఎప్పటికీ రాజీ పడకూడదు. మన సనాతన ధర్మం ప్రపంచంలోని అత్యంత పురాతనమైన, నిరంతరంగా అభివృద్ధి చెందుతున్న నాగరికతలలో ఒకటి. కాబట్టి, అందరి మద్దతుతో "సనాతన



ధర్మ పరిరక్షణ బోర్డు"ను ఏర్పాటు చేసే సమయం ఆసన్నమైంది. హిందూ దేవాలయాలంటే, అవి ఆధ్మాత్మిక కేంద్రాలు మాత్రమే.! 'పర్యవేక్షణ' పేరుతో, ప్రభుత్వాలు పెత్తనం చేయడాన్ని అస్సలు సమర్థించకూడదు. రాజకీయ నిరుద్యోగులకు పునరావాస కేంద్రాలుగా టీటీడీ లాంటివి మారడం అత్యంత హేయం. ఉప ముఖ్యమంత్రి హొదాలో పవన్ కళ్యాణ్, ఈ విషయాలపై ప్రభుత్వంలోనే మార్పు తీసుకురావాల్సిన అవసరం వుంది. అదే సమయంలో, హిందువులుగా.. దేవాలయాలకు వెళ్ళినప్పుడు 'భక్తి'తో వ్యవహరించాలి తప్ప, పబ్లిసిటీ స్టంట్స్‌కి దిగజారొద్దని మనవి.

# పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం-ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ





**కాకినాడ జిల్లా నవంబర్ 13 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి మండల, క్లస్టర్,యూనిట్,గ్రామ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్మానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్,నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పార్టీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేపట్టారు.అనంతరం ప్రమాణ స్వీకార పురస్కరించుకొని భారీ కేకు ను కట్ చేశారు.ఈ సంస్థాగత ఎన్నికలలో 12 వందల మందితో మండల, క్లస్టర్, యూనిట్ ,గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు.పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే సత్యప్రభ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖాదీ చిన్న తరహా పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టరరాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, మీసాల రాజు,నియోజకవర్గ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన మండల క్లస్టర్ యూనిట్ గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం






**బద్వేల్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** తెలుగుదేశం పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గం లోని మండల క్లస్టర్, యూనిట్, గ్రామ బూత్ కమిటీలు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షులు గా గుర్రంపాటి వెంగల్ రెడ్డి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షులుగా పాపుదీపు మల్లికార్జున రెడ్డి, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షులుగా బసిరెడ్డి రవికుమార్ రెడ్డి, గోపవరం మండల పార్టీ అధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి, బీ.కోడూరు మండల పార్టీ అధ్యక్షులుగా రామచంద్రారెడ్డి, పోరుమామిళ్ళ మండల పార్టీ అధ్యక్షులు గా నగరి భైరవ ప్రసాద్, కలసపాడు మండల పార్టీ అధ్యక్షులుగా వెంకట రామిరెడ్డి, కాశినాయన మండల పార్టీ మండల అధ్యక్షులుగా మురికూటి రాజారెడ్డిలను నూతనంగా ఎన్నుకొని వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యలకు తొందరలోనే శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు

**స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**చిన్నమండెం నవంబర్ 13 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు... ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు



నాయకులు దుశలవలతో పుష్పగుచ్ఛలతో ఘనంగా సన్మానించారు.

## బ్యాంక్ సేవల్లో లంచ్ బ్రేక్ పేరుతో కౌంటర్లను మూసివేయడానికి వీలులేదు

**- ఆర్.బి.ఐ**

**నవంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) నిబంధనల ప్రకారం..ప్రభుత్వ, ప్రైవేట్ లేదా సహకార బ్యాంకుల్లో భోజనం కోసం ఎలాంటి నిర్ణీత సమయం లేదు. భోజన సమయంలో కౌంటర్లన్నీ ఒకేసారి మూసివేయకూడదు. విధుల్లో ఉన్న సిబ్బందిలో ఎవరో ఒకరు రొటేషన్ పద్ధతిలో కస్టమర్లకు తప్పనిసరిగా సేవలు అందించాల్సి ఉంటుంది. ఒకప్పుడు బ్యాంకుల్లో ఈ లంచ్ బ్రేక్ ఉండేది... కానీ ప్రస్తుతం ఇది చెల్లదు. ఒకవేళ ఏ బ్యాంకులోనైనా లంచ్ బ్రేక్ పేరు చెప్పి ఇబ్బంది పెడితే వినియోగదారులు ఆర్‌బీఐ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**రాజంపేట నవంబర్ 13 ప్రజా జ్యోతి** రాజంపేట పట్టణంలోని బి ఎస్ యన్ యల్ కార్యాలయం సమీపంలో బుధవారం రాత్రి యేమిరెడ్డి హరి ప్రసాద్ రెడ్డి (39) రోగర్ తాగి ఉరి వేసుకొని మరణించాడు.మృతుడు సెల్ఫీ వీడియో రికార్డు చేసుకుని ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో ఉరి వేసుకున్నట్లు సమాచారం మృతుడు స్వస్థలం కర్నూల్ జిల్లా చిన్న వంగలి గా గుర్తింపుమృతుడికి రెండో వివాహం కాగా భార్య పద్మిని కి కూడా రెండో వివాహం అయి జీవిస్తున్నట్లు తెలుస్తుంది.భార్య వారం క్రితం పుట్టింటికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో రోగర్ తాగి ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పాడాడు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## బీసీలను మభ్యపెడుతున్న చంద్రబాబు:

**సాకేనరేష్ విమర్శ**



**అనంతపురం :నవంబర్ 13:(ప్రజాజ్యోతి ప్రతినిధి)** అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం, బీసీ సబ్ ప్లాన్, ఆదరణ అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు రోజుకు ఒక ప్రకటన చేస్తూ బీసీలను మభ్యపెడుతున్నాడని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ విమర్శించారు స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలను విస్మరించారని ఒక్క హామీ కూడా అమలు చేయలేదని కేవలం ఓటు బ్యాంకు యంత్రాలుగా బీసీలను వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, అధికారం లోకి వచ్చిన వెంటనే బీసీ కార్పొరేషన్ల ద్వారా లోన్లు ఇస్తామని అప్లికేషన్లు సేకరించి ఇంతవరకు లోన్లు ఇవ్వకుండా బీసీలను కార్పొరేషన్ చుట్టూ తిరిగే విధంగా చేస్తున్నారన్నారు, బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, పోతలయ్య, నరసింహులు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అధినేత జగన్మోహన్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముదునూరి




**కాకినాడ జిల్లా నవంబర్ 13( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డిని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళి కృష్ణంరాజు గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.నరసాపురం పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో రాజకీయ పరిణామాలపై చర్చించడంతో పాటు పార్టీలో ప్రస్తుతం చేస్తున్న కార్యక్రమాలపై ఆరా తీశారని తెలిసింది.అలాగే కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంనుండి వైసీపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న మురళి రాజును ప్రత్తిపాడు నియోజకవర్గంలోని తాజా రాజకీయాలపై కూడా చర్చించారని తెలుస్తోంది.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఫర్నిచర్,మొబైల్ షాప్ దగ్ధం




**జి.సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్** :మండలంలోని వాంద్రంగి గ్రామ పాత బస్టాండ్ జంక్షన్ పరిధిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఓ ఫర్నిచర్,మొబైల్ షాప్ దగ్ధమైంది. ఆ గ్రామానికి చెందిన అరసవిల్లి రాంబాబు, పొగిరి తవిటి నాయుడు రోజు వారిలా బుధవారం రాత్రి పని ముగించుకొని షాపు దుకాణాన్ని మూసుకుని ఇంటికి వెళ్లిపోయారు. అంతలోనే గురువారం తెల్లవారి జామున సమయం 2 గంటల నుండి 3 గంటల సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో రెండు షాపులకు నిప్పంటుకుంది. చుట్టు పక్కల ఉన్నవారు గమనించి అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి మంటలను ఆర్పివేశారు. ఇంతలోనే రాంబాబు పర్నీచర్ షాపులో బతుకు తెరువు, కుటుంబ పోషణ కోసం పెట్టుకున్న అతి విలులనైన డిజయన్ మిషన్, కలప కాలి బూడిదయ్యాయి. తవిటి నాయుడు తమ కుటుంబ జీవన ఉపాధి కోసం మొబైల్ షాపు పెట్టి ఆ షాపు పై పెట్టుబడి పెట్టి జీవనాన్ని సాగించేవాడు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో షాపులో ఉండే మొబైల్స్,మొబైల్ రిపేరింగ్ స్పేర్ పార్ట్స్ అతి విలువైన మొబైల్ షోల్డర్ పరికరాలు దగ్ధమయ్యాయి. కాగా తమ ఫర్నిచర్ షాప్ లో రూ. 20 లక్షల వరకు, మొబైల్ షాపులో సుమారు 3 లక్షల నుండి 4 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాదితులు అరోపిస్తూ బోరున విలపిస్తున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.




# రాజమౌళి బిగ్ ఈవెంట్.. హోస్ట్‌గా ప్రముఖ యూట్యూబర్!

మహేష్ బాబు - రాజమౌళి కాంబోలో వస్తోన్న యాక్షన్ అడ్వెంచరస్ మూవీ ఎస్ఎస్ఎంబీ29. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించి బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు మన దర్శకధీరుడు. ఓ సాంగ్‌ను రిలీజ్ చేయడంతో ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్ రివీల్ చేశారు. అయితే ఈ మూవీ టైటిల్‌పై ఫ్యాన్స్‌లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. టైటిల్ ఎప్పుడెప్పుడు రివీల్ చేస్తారా? అని మహేశ్ బాబు ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాజమౌళి బిగ్ ఈవెంట్ ప్లాన్ చేశారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో బిగ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 15న గ్రాండ్ ఈవెంట్ జరగనుంది. ఈ వేడుకలో భాగంగా మూవీ టైటిల్‌తో పాటు మహేష్ బాబు ఫస్ట్ లుక్‌ను రివీల్ చేయనున్నారు. దీంతో భారీగా ఫ్యాన్స్ రానున్న నేపథ్యంలో దర్శకుడు రాజమౌళి కొన్ని సూచనలు ఇస్తూ ఒక వీడియో విడుదల చేశారు. ఈవెంట్ పాస్‌లు ఉన్నవాళ్లకు మాత్రమే అనుమతి ఉంటుందని ఆయన క్లారిటీ ఇచ్చారు. అయితే తాజాగా ఈ ప్రతిష్టాత్మక గ్రాండ్ ఈవెంట్‌కు హోస్ట్ ఎవరన్నది కూడా టాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. ఇలాంటి పెద్ద పెద్ద ఈవెంట్లకు మన స్టార్ యాంకర్ సుమ ఉండనే ఉంటుంది. సుమతో పాటు ప్రముఖ యూట్యూబర్ ఈ మెగా ఈవెంట్‌కు హోస్ట్‌గా పనిచేయనున్నారు. బాలీవుడ్‌కు చెందిన ఆశిష్ చంచలానీ హోస్ట్‌గా కనిపించనున్నారు. ఈ విషయాన్ని ఓ ఫన్నీ వీడియో ద్వారా మేకర్స్ రివీల్ చేశారు. రాజమౌళితో కలిసి ఈ వీడియోను రూపొందించారు. కాగా.. తొలిసారి రాజమౌళి- మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు గ్లోబ్ ట్రాటర్ ?అనే టైటిల్ ఖరారు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ బిగ్ ఈవెంట్‌లో ఈ విషయాన్ని రివీల్ చేయనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌కు దాదాపు 50 వేల మందికి పైగా అభిమానులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నవంబర్ 15న సాయంత్రం 7 గంటలకు జియోహాట్‌స్టార్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు.


# ‘కొదమ సింహం’ రీరిలీజ్.. అదిరిపోయేలా ట్రైలర్




మెగాస్టార్ చిరంజీవి నటించిన కొదమసింహం రీరిలీజ్ కానుంది. 1990లో విడుదలైన ఈ చిత్రంలో కౌబాయ్‌గా చిరు కనిపించారు. ఈనెల 21న సరికొత్త హంగులతో పాటు 4కే విజువల్స్‌తో రీరిలీజ్ కానుంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను షేర్ చేశారు. దర్శకుడు కె.మురళీమోహనరావు తెరెక్కించిన ఈ చిత్రంలో సోనమ్, వాణీ విశ్వనాథ్,రాధ,సుజాత,అన్నపూర్ణ నటించగా మోహన్‌బాబు ముఖ్యపాత్ర పోషించారు. ఈ మూవీని కైకాల నాగేశ్వరరావు నిర్మించారు. ఇప్పుడు కూడా ఆయనే ఈ చిత్రాన్ని 5.1 డిజిటల్ సౌండింగ్‌తో చేయించి మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం విశేషం. ఇది ‘హంటర్స్ ఆఫ్ ది ఇండియన్ ట్రెజరీ’ అనే పేరుతో ఆంగ్లంలోకి అనువదించబడిన మొట్టమొదటి దక్షిణభారత చలనచిత్రంగా కొదమసింహం రికార్డ్ క్రియేట్ చేసింది. కౌబాయ్ పాత్రలని అంతకు ముందు ఎక్కువగా ఘట్టమనేని కృష్ణ పోషించేవారు. ఈ చిత్రంతో చిరంజీవి మొట్టమొదటి సారిగా పూర్తి నిడివి కౌబాయ్ పాత్రని పోషించారు. బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ రాబట్టిన ఈ మూవీ 20 కేంద్రాల్లో శత దినోత్సవం జరుపుకుంది. ఇందులోని పాటలు ‘జపం జపం జపం, కొంగ జపం’, ‘చక్కిలిగింతల రాగం’, ‘గుం గుమాయించు కొంచెం’ బాగా పాపులర్ అయ్యాయి.

# ఫైట్ సీక్వెన్స్‌లో మన శంకర వర ప్రసాద్‌గారు.. చిరంజీవి టీం ఇప్పుడెక్కడుందో తెలుసా..?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు ‘పండగకు వస్తున్నారు’ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది. ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ నేడు షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ షెడ్యూల్‌తో చిరంజీవికి సంబంధించిన టాకీ పార్ట్ పూర్తి కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విడుదల చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ మూవీలో వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్దన్, రేవంత్ భీమల (సంక్రాంతికి వస్తున్నాం) ఫేం బుల్లిరాజు) కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.





# ఈ అందాల సోయగాన్ని దేశంలో సగం మంది చంపాలనుకున్నారా.. అదా శర్మ సంచలన కామెంట్స్

ప్రముఖ నటి అదా శర్మ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. 2008లో దర్శకుడు విక్రమ్ భట్ తెరకెక్కించిన హారర్ మూవీ ‘1920’ తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన అదా, తన నటనతో మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత టాలీవుడ్‌లో పూరి జగన్నాథ్ %-% నితిన్ కాంబినేషన్‌లో వచ్చిన ‘హార్ట్ ఎటాక్’ మూవీతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ చిత్రంలోని ఆమె ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభించాయి. తర్వాత ‘సన్నాఫ్ సత్యమూర్తి’, ‘క్షణం’, ‘కల్కి’ వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చోటు సంపాదించింది. అయితే ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో ఆమె బాలీవుడ్‌పై దృష్టి పెట్టింది. తన అందం, గ్లామర్‌తో పాటు రిస్క్ ఉన్న పాత్రలను ఎంచుకోవడంలో అదా ఎప్పుడూ ముందుంటుంది. అదే ధైర్యం ఆమె కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. 2023లో విడుదలైన ‘ది కేరళ స్టోరీ’ అదా శర్మ జీవితానికి నిజమైన టర్నింగ్ పాయింట్ అయింది. ఈ లేడీ ఓరియెంటెడ్ సినిమా దేశవ్యాప్తంగా భారీ చర్చకు దారితీసింది. రాజకీయ వివాదాల మధ్య విడుదలైన ఈ చిత్రం రూ. 400 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ మూవీతో అదా ఒక్కసారిగా నేషనల్ లెవెల్‌లో పాపులర్ అయింది.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అదా మాట్లాడుతూ.. “ది కేరళ స్టోరీ విడుదలైనప్పుడు సగం దేశం నన్ను చంపాలని అనుకుంది. కానీ మిగతా సగం దేశం నన్ను ప్రేమించి రక్షించింది. 1920 నుంచే నేను రిస్క్ ఉన్న రోల్స్ ఎంచుకుంటున్నాను. ఆ రిస్క్ వల్లే నేడు నాకు గుర్తింపు వచ్చింది. పాత్రలో భావోద్వేగం లేకపోతే నచ్చదు. యాక్షన్ సీన్లు ఉండాలి అని వెల్లడించింది. ఇక ప్రస్తుతం అదా శర్మ, దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ నివసించిన అదే ఫ్లాట్‌లో ఉంటోంది. ఆ ఇంట్లో సుశాంత్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ ఫ్లాట్‌ను చాలా మంది అద్దెకు తీసుకోవడానికి భయపడ్డా, అదా మాత్రం ధైర్యంగా అక్కడే ఉంటోంది.ఇటీవల ఆమె ‘బస్తర్: ది నక్సల్ స్టోరీ’ సినిమాలో శక్తివంతమైన పాత్రలో కనిపించింది. అదనంగా మరో యాక్షన్ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. సోషల్ మీడియాలో కూడా అదా యాక్టివ్‌గా ఉంటూ, తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులు, ఫిట్‌నెస్ వీడియోలు, డాన్స్ క్లిప్స్, గ్లామరస్ ఫోటోషూట్లతో తరచూ ట్రెండింగ్‌లో నిలుస్తోంది. సవాలు ఉన్న పాత్రలతోనే అదా శర్మ తనదైన ముద్ర వేసుకుంటూ బాలీవుడ్‌లో సత్తా చాటుతోంది.



# మనం ముసలోళ్లమైనా బ్యాండ్ కొడుతనే ఉండు

## ఇంట్రెస్టింగ్‌గా రాజు-రాంబాయి ట్రైలర్

సిల్వర్ స్క్రీన్‌పై ఇప్పటివరకు మంచి సందేశాన్నిచ్చిచ్చే చాలా ప్రేమకథలు వచ్చాయని తెలిసిందే. అదే జోనర్‌లో వస్తున్న ప్రాజెక్ట్ రాజు - రాంబాయి. సాయిలు డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో అఖిల్ ఉడ్డెమారి, తేజస్వి (కమిటీ కుర్రోళ్లు ఫేం) హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈటీవీ ఒరిజినల్ మూవీగా వస్తోన్న ఈ చిత్రం నవంబర్ 21న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. హీరో క్యారెక్టర్ బ్యాండ్ బాజా మోగించే సీన్లతో మొదలైంది ట్రైలర్.. ఇక రాజు నువ్వెప్పుడు బ్యాండ్ కొడుతూనే ఉండు. మనకు పెళ్లైనా.. పిల్లలు పుట్టినా.. మనం ముసలోళ్లమైనా బ్యాండ్ కొడుతనే ఉండు సరే నా అంటూ హీరోయిన్ చెబుతున్న సాగుతున్న డైలాగ్స్ ఇంప్రెసివ్‌గా ఉన్నాయి. ఊళ్లో బ్యాండ్ కొట్టి జీవనం సాగించే రాజు అనే యువకుడికి చదువుకునే రాంబాయి అనే యువతికి మధ్య లవ్ ట్రాక్ నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్ హింట్ ఇచ్చేస్తుంది. ప్రేమ, పెళ్లి.. వాటి ద్వారా ఎదురయ్యే సమస్యలను చూపిస్తూ యూత్‌ను ఆలోచింపజేసేలా సినిమాను తెరకెక్కించినట్టు ట్రైలర్ ద్వారా తెలిసిపోతుంది. ఈ చిత్రానికి విరాటపర్వం డైరెక్టర్ వేణు ఊడుగుల వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com